నవతెలంగాణ
నల్లగొండ, సూర్యాపేట యాదాద్రిభువనగిరి
1
ఆదివారం 20 ఆగస్టు 2023

పద్మశాలి యువజన సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులుగా కిరణ్

నవతెలంగాణ -భూదాన్ పోచంపల్లి

ప్రాంత పద్మశాలి యువజన సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు చింతకింది కిరణ్ నియమిస్తూ ఆ సంఘం రాష్ట్ర అధ్యక్షులు అంబటి శ్రీనివాస్, అఖిలభారత పద్మశాలి యువజన సంఘం జాతీయ ఇన్‌చార్జ్ అవ్వారి భాస్కర్ శనివారం నియామక పత్రం అందజేశారు . ఈ సందర్భంగా కిరణ్ మాట్లాడుతూ రాష్ట్రంలోని పద్మశాలి యువకులను ఏకతాటిగా తీసుకొస్తానని, చేనేత కార్మికుల సమస్యల పరిష్కారం కోసం చపోరాడుతానని తెలిపారు. తన ఎన్నికకు సహకరించిన అఖిలభారత పద్మశాలి యువజన సంఘం జాతీయ ఇన్‌చార్జి అవ్వారి భాస్కర్ ,గుండేటి శ్రీధర్ యాదాద్రి జిల్లా పద్మశాలి సంఘం అధ్యక్షులు చిక్క వెంకటేషములకు కృతజ్ఞతలు తెలిపారు.

21న మద్యం టెండర్లకు డ్రా

ఎక్సైజ్ సూపరింటెండెంట్ సంతోష్

- నవతెలంగాణ -నల్గొండ కలెక్టరేట్

జిల్లావ్యాప్తంగా ఉన్న 155 మద్యం షాపులకు వచ్చిన దరఖాస్తులకు ఈనెల 21న జిల్లా కేంద్రంలోని హైదరాబాద్ రోడ్డులో గల లక్ష్మీ గార్డెన్స్ లో డ్రా కార్యక్రమాన్ని నిర్వహించి కలెక్టర్ చేతుల మీదుగా అభ్యర్థులను ఎంపిక చేయనున్నట్లు ఎక్సైజ్ సూపరింటెండెంట్ బి. సంతోష్ శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. కార్యక్రమం ఉదయం 11 గంటలకు ప్రారంభమవుతుందని దరఖాస్తుదారులు గంట ముందుగా లక్ష్మీగార్డెన్ ప్రాంగణానికి చేరుకోవాలని తెలిపారు.



సీఎం పర్యటన ఇలా..

సీఎం హైదరాబాద్ నుంచి హెలీకాప్టర్‌లో జిల్లా కేంద్రంలోని ఎస్వీ డిగ్రీ కళాశాల వద్ద ఏర్పాటు చేసిన హెలీప్యాడ్ వద్ద దిగుతారు. అక్కడి నుంచి రోడ్డు మార్గంలో ప్రత్యేక బస్సులో బీఆర్ఎస్ పార్టీ కార్యాలయం, జిల్లా పోలీస్ కార్యాలయం, ప్రభుత్వ మెడికల్ కళాశాలకు చేరుకుని వాటిని ప్రారంభిస్తారు.ాఅనంతరం జనగాం క్రాస్ రోడ్డు నుంచి జాతీయ రహదారి మీదుగా సమీకృత కలెక్టరేట్‌కు చేరుకొని ప్రారంభిస్తారు. అక్కడే అధికారులు, ఉద్యోగులతో సమావేశం నిర్వహించి భోజనం చేస్తారు. అనంతరం నూతన వ్యవసాయ మార్కెట్ సమీపంలో ఏర్పాటు చేసిన బహిరంగ సభకు వద్దకు రోడ్డు మార్గంలో ఖమ్మం క్రాస్ రోడ్డు మీదుగా చేరుకుంటారు. సభ అనంతరం రోడ్డు మార్గంలో పాత వ్యవసాయ మార్కెట్‌కు చేరుకొని ఇంటిగ్రేటెడ్ మార్కెట్‌ను ప్రారంభిస్తారు

సీఎం రాకకు ముస్తాబైన పేట

- ప్రభుత్వ కార్యాలయాల ప్రారంభానికి ఏర్పాట్లు పూర్తి
- సభ ఏర్పాట్ల పర్యవేక్షణలో మంత్రి జగదీశ్‌రెడ్డి
- 70 ఎకరాల్లో బహిరంగ సభ • భారీ బందోబస్తు ఏర్పాటు



నవతెలంగాణ-సూర్యాపేట

ముఖ్యమంత్రి కేసీఆర్ రాకకు సూర్యాపేట జిల్లా కేంద్రం ముస్తాబైంది.నేడు ఆదివారం పట్టణంలోని పలు ప్రభుత్వ కార్యాలయాల ప్రారంభం తర్వాత ఈనాడు కార్యాలయం ఎదురుగా మార్కెట్ సమీపంలో ఉన్న బహిరంగ సభలో పాల్గొననున్నారు. ఈ క్రమంలో నిర్మాణం పూర్తయిన ప్రభుత్వ మెడికల్ కళాశాల, సమీకృత కలెక్టరేట్ కార్యాలయం, జిల్లా పోలీస్ కార్యాలయం, ఇంటిగ్రేటెడ్ మార్కెట్, బీఆర్ఎస్ పార్టీ కార్యాలయాన్ని సీఎం ప్రారంభించనున్నారు. వీటి ప్రారంభోత్సవం అనంతరం 70 ఎకరాల్లో జరుగనున్న భారీ బహిరంగ సభలో సీఎం ప్రసంగించనున్నారు. ఈ మేరకు విద్యుత్ శాఖ మంత్రి గుంటకండ్ల జగదీష్ రెడ్డి ఏర్పాట్లను దగ్గర ఉండి పర్యవేక్షణ చేస్తున్నారు. అదేవిధంగా జన సమీకరణకు ఉమ్మడి జిల్లా ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలకు సూర్యాపేట నియోజకవర్గంలోని మండలాలు, పట్టణాల బాధ్యతలను అప్పగించారు. సీఎం పర్యటన నేపథ్యంలో పట్టణాన్ని సర్వాంగ సుందరంగా తీర్చిద్దిద్దారు. రహదారులపై ఎక్కడా గుంతలు లేకుండా మరమ్మతు చేశారు. సీఎం ప్రారంభించనున్న ప్రభుత్వ కార్యాలయాలకు నూతనంగా రోడ్లు ఏర్పాటుచేశారు. సీఎం పర్యటన విజయవంతానికి ఏర్పాట్లను మంత్రి ఎమ్మెల్యేలు, అధికారులతో కలిసి పర్యవేక్షిస్తున్నారు.

జిల్లా కేంద్రంలో రూ.65కోట్లతో సమీకృత కలెక్టరేట్ భవనం...

జిల్లా కేంద్రంలో సమీకృత కలెక్టరేట్ భవనాన్ని సుమారు రూ.65కోట్లతో నిర్మించారు.21ఎకరాల్లో 1.25లక్షల చదరపు అడుగుల విస్తీర్ణంలో కలెక్టరేట్ భవనాన్ని నిర్మించారు. జిల్లాలోని 37 ప్రభుత్వ శాఖలన్నీ ఈ భవనంలోనే కొనసాగనున్నాయి. కలెక్టర్, అదనపు కలెక్టర్లు, మీటింగ్ హాల్‌తో పాటు ప్రభుత్వ కార్యాలయాలన్నీ ఒకే చోట ఉండేలా నిర్మించారు. కార్యాలయాన్ని గ్రౌండ్ ఫ్లోర్‌తో పాటు మరో రెండు అంతస్తుల్లో నిర్మించారు. కలెక్టరేట్‌లో పచ్చదనానికి అధిక ప్రాధా న్యం ఇచ్చారు. ప్రాంగణంలో సుమారు 70రకాల మొక్కలు నాటారు. అంతేగాక హెలీప్యాడ్‌ను నిర్మించారు. కలెక్టరేట్‌కు విద్యుత్‌కు బదులు సోలార్ ఎనర్జీ ప్లాంట్‌ను ఏర్పాటు చేశా రు. సుమారు రూ.65 లక్షలతో వంద కిలోవాట్ల సామర్థ్యం కలిగిన సోలార్ ఎనర్జీ సిస్టమ్‌ను ఏర్పాటు చేసి విద్యుత్ సరఫరా చేస్తున్నారు. కలెక్టరేట్‌కు మిషన్ భగీరథ నీటిని అందించనున్నారు. కార్యాలయానికి వివిధ పనుల నిమిత్తం వచ్చే ప్రజలు అధికారులు, ఉద్యోగులు, సిబ్బంది మిషన్ భగీరథ నీటినే వినియోగించనున్నారు. అందుకు కలెక్టరేట్ సముదాయం వద్ద 1.20లక్షల లీటర్ల సామర్థ్యంతో ట్యాం కులు నిర్మించారు. ఈ ట్యాంకులకు ఖమ్మం రోడ్డులోని మిషన్ భగీరథ ట్యాంక్ నుంచి పైప్‌లైన్ ఏర్పాటుచేశారు.

రూ.156కోట్లతో మెడికల్ కళాశాల...

జిల్లా కేంద్రంలో రూ.156కోట్లతో ప్రభుత్వ మెడికల్ కళాశాలను 20ఎకరాల విస్తీర్ణంలో నిర్మించారు.ఆరు లక్షల చదరపు అడుగుల విస్తీర్ణంలో మెడికల్ కళాశాలను నిర్మించారు. వెయ్యి మంది విద్యార్థినీ, విద్యార్థులకు వేర్వేరుగా వసతి గృహాలు,ప్రిన్సిపాల్, అధ్యాపకులు, సిబ్బందికి వేర్వేరుగా వసతి భవనాలు నిర్మించారు. గ్రౌండ్‌ఫ్లోర్‌తో కలిసి నాలుగు అంతస్తుల్లో భవనాన్ని నిర్మించారు. కళాశాల ప్రాంగణంలో పచ్చదనానికి ప్రాధాన్యం ఇచ్చారు.

జాతీయస్థాయి ఇంటిగ్రేటెడ్ మార్కెట్....

జిల్లా కేంద్రంలో నిర్మించిన ఇంటిగ్రేటెడ్ మార్కెట్ జాతీయ స్థాయిలో ప్రతిష్టాత్మకమైనది. వ్యవసాయ ఉత్పత్తుల మార్కెటింగ్ సామర్థ్యాన్ని పెంచేందుకు ఈ మార్కెట్‌ను నిర్మించారు.సుమారు రూ.30కోట్లతో 2.50లక్షల చదరపు అడుగుల విస్తీర్ణంలో మార్కెట్‌ను నిర్మించారు. ఆరుఎకరాల విస్తీర్ణంలో ఐదు బ్లాకుల్లో 200 దుకాణాలు నిర్మించారు. ఈ మార్కెట్‌లో రోజుకు 9 నుంచి 10గంటల పాటు స్కైషేడ్‌తో పగటి వెలుగు ప్రసరించేలా ఏర్పాటుచేశారు. దేశంలోనే ఈ తరహా మార్కెట్ నిర్మాణం సూర్యాపేటలోనే ప్రథమం కావడం విశేషం. మార్కెట్‌లోని దుకాణాల్లో విద్యుత్ లైట్లు అవసరం లేకుండా పగటి వేళల్లో స్కైషేడ్ ద్వారా వెలుతురు ప్రసారం అవుతుంది.ఈ మార్కెట్‌లో పండ్లు, పూలు, మటన్, చికెన్, కూరగాయలు, చేపలతో పాటు ఇంకా పలు రకాల వస్తువులు ఒకే చోట లభించేలా నిర్మించారు.

అత్యాధునిక టెక్నాలజీతో జిల్లా పోలీస్ కార్యాలయం

సూర్యాపేటలో అత్యాధునిక టెక్నాలజీతో పోలీస్ కార్యాలయాన్ని నిర్మించారు. సుమారు 20ఎకరాల విస్తీర్ణంలో రూ.38.50కోట్లతో జిల్లా పోలీస్ కార్యాలయాన్ని నిర్మించారు.భవనాన్ని మూడు అంతస్తుల్లో సుమారు 60వేల చదరపు అడుగుల్లో నిర్మించారు. ఎస్పీ, అదనపు ఎస్పీ కార్యాలయాలతో పాటు ఇతర విభాగాలకు సంబంధించి కార్యాలయాలు ఇక్కడే కొనసాగనున్నాయి. కార్యాలయంలో కమాండ్ కంట్రోల్ రూంను ప్రత్యేకంగా ఏర్పాటు చేశారు.

బీఆర్ఎస్ పార్టీ కార్యాలయం సిద్ధం

జిల్లా కేంద్రంలో బీఆర్ఎస్ పార్టీ కార్యాలయాన్ని సుమారు రూ.60లక్షలతో నిర్మించారు.జిల్లా పోలీస్ కార్యాలయం పక్కన సుమారు నాలుగు ఎకరాల్లో దీన్ని నిర్మించారు గ్రౌండ్ ఫ్లోర్‌తో పాటు మరో అంతస్తులో కార్యాలయం, సమావేశ మందిరాన్ని నిర్మించారు.

. భారీ బందోబస్తు....

సీఎం కేసీఆర్ పర్యటన సందర్భంగా పేటలో పోలీసులు భారీ బందోబస్తు ఏర్పాటు చేశారు.ఎస్పీ రాజేంద్రప్రసాద్ ఆధ్వర్యంలో అదనపు ఎస్పీ నాగేశ్వర్‌రావు పర్యవేక్షణలో సుమారు 3వేల మంది పోలీసులతో బందోబస్తు ఏర్పాటుచేస్తున్నారు.సీఎం పట్టణంలో సుమారు 22 కిలోమీటర్లు రోడ్డు మార్గంలో ప్రయాణించాల్సి ఉంటుంది. సీఎం బహిరంగ సభతో పాటు ఐదు కార్యాలయాల ప్రారంభోత్సవాలు చేయనుండటంతో బందోబస్తుకు అధిక సంఖ్యలో పోలీసులను ఏర్పాటు చేస్తున్నారు.బందోబస్తుకు పోలీసులు పట్టణాన్ని 10 సెక్టార్లుగా విభజించారు. ఏడుగురు అదనపు ఎస్పీలు, 24మంది డీఎస్పీలు, 95 మంది సీఐలు, 300మంది ఎస్ఐలు, 400మంది ఏఎస్సైలు, హెడ్‌కానిస్టేబుళ్లు, 1300మంది కానిస్టేబుళ్లు, 130 మంది మహిళా సిబ్బంది, 350మందిహోంగార్డులు, ఆరు రోప్ పార్టీలు, ఎనిమిది బాంబ్ స్క్వాడ్స్, ఐదు డాగ్ స్క్వాడ్స్, 19 స్పెషల్ పార్టీలు బందోబస్తులో ఉంటారు.

సీఎం రాక కోసం ప్రజలు ఆతృతగా ఎదురుచూస్తున్నారు: మంత్రి జగదీశ్‌రెడ్డి

సీఎం కేసీఆర్ రాక కోసం జిల్లాకు చెందిన ప్రజలు ఆతృతగా ఎదురుచూస్తున్నారు.ఏర్పాట్లన్నీ అద్భుతంగా చేపట్టడం జరిగింది. సభకు తరలివచ్చే ప్రజలకు ఇబ్బందులు కలగకుండా అధికారులు ఏర్పాట్లు చేశారు. సభాస్థలికి ప్రజలు చేరుకునేందుకు అవసరమైన రోడ్లను నిర్మించడం జరిగింది. ఇటీవల కురిసిన వర్షాలకు రహదారులపై గుంతలు ఏర్పడ్డాయని, వాటిని వెంటనే పూడ్చివేయడం జరిగింది.సభ ఏర్పాట్లకు సహకరించిన ప్రతి ఒక్కరికీ కృతజ్ఞతలు.

కొత్త ప్రతిపాదనలతో బుద్ధ వనం అభివృద్ధికి కృషి

- టూరిజం ముఖ్య కార్యదర్శి శైలజ రామయ్యర్

నవతెలంగాణ-నాగార్జునసాగర్

అంతర్జాతీయ స్థాయిలో నాగార్జునసాగర్‌లో నిర్మించిన బుద్ధవనాన్ని మరిన్ని కొత్త ప్రతిపాదనలతో అభివృద్ధి చేస్తామని పర్యాటక ,సాంస్కృతిక, పురావస్తు ,యువజన సర్వీసుల ముఖ్య కార్యదర్శి శైలజరామాయ్యర్ అన్నారు. బుద్ధవనం పరిశీలనలో భాగంగా శనివారం విజయవిహార్ అతిథి గృహానికి చేరుకున్న ముఖ్య కార్యదర్శికి టూరిజం అధికారులు చైతన్య, శ్రీధర్‌రెడ్డి, ఎల్ల స్వామిలు ఘనంగా స్వాగతం పలికారు. అనంతరం విజయ విహార్ అతిథిగృహం నిర్వహణలో భాగంగా రిసెప్షన్, రెస్టారెంట్లను తనిఖీ చేశారు.ఆపైన బుద్ధవనం చేరుకున్న ముఖ్య కార్యదర్శికి బుద్ధవనం ప్రత్యేక అధికారి మల్లేపల్లి లక్ష్మయ్య ఘనంగా స్వాగతం పలికారు. మొదటగా బుద్ధుని పాదాల వద్ద పుష్పాంజలి ఘటించిన అనంతరం బుద్ధవనంలోని బుద్ధచరితవనం, జాతకవనం, ధ్యానవనం,స్థూపవనాలను, మహాస్థూపాన్ని సందర్శించారు.బుద్ధవనంలో కొత్తగా నిర్మించ తలపెట్టిన వ్యూ పాయింట్‌ను ,సైకిల్ ట్రాక్‌ను పరిశీలించారు. బుద్ధవనంలో ఇప్పటివరకు చేసిన నిర్మాణాల గురించి కొత్తగా చేపట్టాల్సిన నిర్మాణాలకు ప్రతిపాదనకు సంబంధించిన వివరాలను బుద్ధవనం ప్రత్యేక అధికారి మల్లేపల్లి లక్ష్మయ్య ముఖ్య కార్యదర్శికి వివరించారు.బుద్ధవనం పరిశీలనలో భాగంగా రాష్ట్ర పురావస్తు శాఖ మ్యూజియాన్ని సందర్శించి పరిశీలించారు.ఈ సందర్భంగా ముఖ్య కార్యదర్శి శైలజ రామయ్యార్ మాట్లాడుతూ మొదటిసారిగా బుద్ధవనం పరిశీలకు వచ్చానని బుద్ధవనాన్ని అంతర్జాతీయ స్థాయిలో నిర్మాణాలు చేపట్టినందుకు అభినందించారు.మరిన్ని కొత్త ప్రతిపాదనలతో బుద్ధవనాన్ని త్వరలోనే అభివృద్ధి చేస్తామన్నారు.బుద్ధవనంలో పనిచేస్తున్న మహిళా సిబ్బందితో ఫొటోలు దిగారు.ఆమెతో పాటు బుద్ధవనం ప్రత్యేక అధికారి మల్లెపల్లి లక్ష్మయ్య, బుద్ధవనం ఓఎస్‌డీ సుధన్‌రెడ్డి, శ్యాంసుందర్ ఉన్నారు.



ఓటు హక్కును వినియోగించుకోవాలి

- కలెక్టర్ ఆర్వి. కర్ణన్

నవతెలంగాణ -నల్గొండ కలెక్టరేట్

18 సం.లు నిండిన ప్రతి ఒక్కరూ ఓటరుగా నమోదు చేసుకొని ప్రజాస్వామ్య పద్ధతిలో ఓటు హక్కును వినియోగించుకోవాలని జిల్లా కలెక్టర్ ఆర్‌వి. కర్ణన్ పిలుపునిచ్చారు. శనివారం భారత ఎన్నికల సంఘం ఆదేశాల మేరకు ఓట్ ఫర్ షుర్ అనే థీమ్ తో 5కెరన్ నల్గొండ పట్టణం ఎన్‌జి కళాశాల నుండి జెండా ఊపి ప్రారంభించారు.కళాశాల నుండి పట్టణం వీధుల గుండా క్లాక్ టవర్ సెంటర్ వరకు 5 కె రన్ నిర్వహించారు. అనంతరం క్లాక్ టవర్ సెంటర్ వద్ద ఏర్పాటుచేసిన సమావేశంలో కలెక్టర్ మాట్లాడుతూ ఈ సంవత్సరం అర్బన్ ప్రాంతాలలో ఓటరు నమోదు పై ఎక్కువ దృష్టి సారించాలన్నారు. ఓటరు నమోదు, ఓటు హక్కు, ఓటుకు ఉన్న విలువ గురించి ఆయన వివరించారు. ఎస్పీ అపూర్వరావు మాట్లాడుతూ సుదీర్ఘ పోరాటంతర్వాత వచ్చిన హక్కు ఓటు హక్కు అన్నారు. అనంతరం సామూహికంగా జనగణ మన జాతీయ గీతాలాపన చేశారు. ఈ కార్యక్రమంలో ఆర్డీవో రవి,రెడ్ క్రాస్ చైర్మెన్ గోలి అమరేందర్ రెడ్డి,డా. పుల్లారావు, టి.జి.ఓ అధ్యక్షులు ముజీబుద్దీన్,నల్గొండ నియోజక వర్గ స్వీప్ నోడల్ అధికారి లక్ష్మీ నారాయణ, ఎన్జీవో సంస్థల సభ్యులు, వాకర్స్ అసోసియేషన్ సభ్యులు పాల్గొన్నారు.



ప్రజా, భూ సమస్యల పరిష్కారానికి
21న కలెక్టరేట్ ఎదుట ధర్నా

- సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి ఎండి.జహంగీర్

నవతెలంగాణ-చౌటుప్పల్



జిల్లాలోని ప్రజా, భూ సమస్యల పరిష్కారం కోసం ఈ నెల 21న కలెక్టరేట్ ఎదుట నిర్వహించే ధర్నాను జయప్రదం చేయాలని సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి ఎండి.జహంగీర్ పిలుపునిచ్చారు. శనివారం మున్సిపల్ కేంద్రంలోని కందాల రంగారెడ్డి స్మారక భవనంలో నిర్వహించిన ఆ పార్టీ మండల నాయకుల సమావేశంలో ఆయన మాట్లాడారు. పాలకులు మారుతున్నా జిల్లాలో అనేక సమస్యలు పెండింగ్‌లో ఉన్నాయన్నారు. ఎన్నికల ముందు ప్రజలకు ఇచ్చిన హామీలు అమలుచేయడంలో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు పూర్తిగా విఫలం చెందాయన్నారు. గృహలక్ష్మి పథకం కింద 3లక్షలు కాకుండా 5లక్షల రూపాయలు ఇవ్వాలని డిమాండ్‌చేశారు. డబుల్ బెడ్‌రూమ్ ఇండ్లను పంపిణీచేయకుండా రాష్ట్ర ప్రభుత్వం తాత్సారం చేస్తుందన్నారు. జిల్లా మీదుగా వెళ్తున్న మూసీ నదిని ప్రక్షాళన చేయకుండా నిర్లక్ష్యం చేస్తూ ప్రజలను అనారోగ్యానికి గురిచేస్తుందని ఆవేదన వ్యక్తంచేశారు. చిన్న నీటి వనరులైన బునాదిగాని, పిలాయిపల్లి, ధర్మారెడ్డిపల్లి కాల్వలు ఏళ్లు గడుస్తున్నా పూర్తి కాకుండా అసంపూర్తిగానే మిగిలిపోయాయన్నారు. చౌటుప్పల్‌లో ప్రభుత్వ డిగ్రీ కళాశాల ఏర్పాటుచేయాలని డిమాండ్‌చేశారు. జిల్లావ్యాప్తంగా సాగు, తాగునీటితోపాటు భూ సమస్యలు, విద్య, వైద్యం, ఉపాధి, కాలుష్యం, రహదారుల సమస్యలు కోకొల్లలుగా ఉన్నాయని తెలిపారు. ఇటీవల కురిసిన భారీ వర్షాలకు రోడ్లు, పంట పొలాలు, కల్వర్టులు ధ్వంసమయ్యాయన్నారు. నష్టపోయిన పంట పొలాలకు నష్టపరిహారం ఇవ్వాలని డిమాండ్‌చేశారు. నూతనంగా రోడ్లు, కల్వర్టులు, బ్రిడ్జిలు నిర్మించాలని డిమాండ్‌చేస్తూ ఈ నెల 21న నిర్వహించే కలెక్టరేట్ ముందు ధర్నాలో ప్రజలు, రైతులు, కార్మికులు, వ్యవసాయ కార్మికులు, యువకులు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో ఆ పార్టీ జిల్లా కమిటీ సభ్యులు బూర్గు కృష్ణారెడ్డి, ఎమ్‌డి.పాషా, గంగదేవి సైదులు, నాయకులు పల్లె మధుకృష్ణ, బోయ యాదయ్య, కొంతం శ్రీనివాస్‌రెడ్డి, ప్రజానాట్యమండలి నాయకులు ముత్యాలు పాల్గొన్నారు.

ఆరో తరగతిలో ప్రవేశానికి దరఖాస్తుల గడువు పెంపు

నవతెలంగాణ-పెద్దవూర

పెద్దవూర మండలం చలకుర్తి క్యాంపులో ఉన్న జవహర్ నవోదయ విద్యాలయంలో ఆరవ తరగతిలో చేరడానికి నిర్వహించే 2024-25 విద్యా సవత్సరానికి గాను ప్రవేశ పరీక్షకు అప్లై చేసుకునే తేదీని ఈ నెల 25 తేదివరకు 2023 కు పొడగించినట్లు ఇన్‌చార్జి ప్రిన్సిపాల్ స్వర్ణలత శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. ఇంతవరకు అప్లై చేయని విద్యార్థిని,విద్యార్థుల తల్లిదండ్రులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని,నవోదయ వెబ్సైట్ ద్వారాఆన్లైన్ ద్వారా ఇంటర్నెట్ సెంటర్లో గానీ, కంప్యూటర్ ద్వారా కానీ, అప్లై చేసుకోవచ్చని తెలిపారు.పేద, మధ్యతరగతి కుటుంబాలకు చెందిన విద్యార్థిని విద్యార్థులకు చక్కని విద్యనందుకోవడానికి మంచి మార్గంగా భావించి వెంటనే దరఖాస్తూ చేసుకోగలరని తెలిపారు.జవహర్ నవోదయ చలకుర్తి విద్యాలయ , చలకుర్తి క్యాంప్,నల్గొండ జిల్లాలో ఎంపిక పరీక్ష 2024 కోసం ఆన్లైన్ రిజిస్ట్రేషన్ జరుగుచున్నదని తెలిపారు. https://navo-daya.gov.in లేదా https:cbseitms.roil.gov.in/nvs/ వెబ్ సైట్‌ను దర్శించి ఉచితంగా దరఖాస్తు చేసుకోవచ్చని తెలిపారు.

బీఆర్ఎస్‌లో చేరిక

నవతెలంగాణ-త్రిపురారం

రాష్ట్ర ప్రభుత్వం చేస్తున్న అభివృద్ధిని చూసి త్రిపురారం మండలం బెజ్జికల్లు గ్రామానికి చెందిన సుమారు వందమంది కాంగ్రెస్ కార్యకర్తలు శనివారం హాలియా ఎమ్మెల్యే క్యాంప్ ఆఫీస్ నందు ఎమ్మెల్యే నోముల భగత్ సమక్షంలో బీఆర్ఎస్‌లో చేరారు. బీఆర్ఎస్‌లో చేరిన వారిలో నాయకులు బైరెడ్డి కిషన్‌రెడ్డి, నర్సిరెడ్డి, పాల్తి జానకిరాములు, పురుషోత్తంరెడ్డి, మాధవాచారి, పులిరాంబాబు ఉన్నారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ చైర్మెన్ మర్ల చంద్రారెడ్డి,బీఆర్ఎస్ మండలఅధ్యక్షులు బహునూతల నరేందర్, మాజీ మార్కెట్ చైర్మెన్ కామెర్ల జానయ్య, సర్పంచ్ అనుముల శ్రీనివాస్ రెడ్డి,మండల ప్రధాన కార్యదర్శి వెంకటాచారి, బైరంకృష్ణ, ఇంద్ల నాగరాజు, సర్పంచ్ కలగాని శ్రవణ్, మార్కెట్ డైరెక్టర్ శ్రీనివాస్‌రెడ్డి పాల్గొన్నారు.

అర్హులందరికీ రేషన్‌కార్డులివ్వాలి

నవతెలంగాణ-నాంపల్లి

అర్హులందరికీ రేషన్‌కార్డులివ్వాలని సీపీఐ(ఎం) మండల కార్యదర్శి నాంపల్లి చంద్రమౌళి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.శనివారం మండలకేంద్రంలో ఆయన విలేకర్లతో మాట్లాడారు.పదేండ్లు కావొస్తున్నా కొత్త రేషన్ కార్డు లేక తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారన్నారు. గ్రామీణ ప్రాంతాల్లో నిరుపేదలు పెండ్లి అయిన వాళ్లు రేషన్‌కార్డుల్లేక ఇబ్బందులు పడుతున్నారన్నారు.దరఖాస్తు పెట్టుకున్న వారందరికీ తెల్లరేషన్ కార్డులు ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఆ పార్టీ మండల కమిటీ సభ్యులు వాసిపాక ముత్తిలింగం, కొమ్ము లక్ష్మయ్య, పల్లె కామిశెట్టి శ్రీకాంత్, యాదయ్య, తదితరులు పాల్గొన్నారు.

సెకండ్ ఏఎన్ఎం లను పర్మినెంట్ చేసి వేతనాలు పెంచాలి

- సీఐటీయూ రాష్ట్ర ఉపాధ్యక్షులు తుమ్మల వీరారెడ్డి

నవతెలంగాణ-దేవరకొండ



రాష్ట్రంలో మూడు లక్షల మంది వివిధ శాఖలలో పనిచేస్తున్న కాంట్రాక్టు, అవుట్‌సోర్సింగ్, రెండవ ఏఎన్ఎంల ఉద్యోగులను పర్మినెంట్ చేసి, వేతనాలు పెంచాలని సీఐటీయూ రాష్ట్ర ఉపాధ్యక్షులు తుమ్మల వీరారెడ్డి డిమాండ్ చేశారు. శనివారం స్థానిక సీఐటీయూ కార్యాలయంలో ఆయన మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన అనంతరం కాంట్రాక్టు,అవుట్‌సోర్సింగ్ విధానాన్ని రద్దు చేసి పర్మినెంట్ చేస్తామని సీఎం కేసీఆర్ ఇచ్చిన మాట నిలబెట్టుకోవాలని డిమాండ్ చేశారు.రాష్ట్రవ్యాప్తంగా 5వేల మంది రెండవ ఏఎన్ఎంలు సమ్మె చేస్తున్నారన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ఏఎన్ఎం పోస్టుల భర్తీ కోసం నోటిఫికేషన్ వేసి రాత పరీక్ష నిర్వహించి ఎంపిక చేస్తామని ప్రభుత్వం ప్రకటించడం సరైంది కాదని వారన్నారు. సర్వీసులో పనిచేస్తున్న కాంట్రాక్టు ఉద్యోగులకు 20 మార్కులు సర్వీస్ వెయిటేజ్‌గా ఇచ్చారని అన్నారు. మిగిలిన 80 మార్కులు పరీక్ష నిర్వహిస్తామని ప్రభుత్వం ప్రకటించడం మంచిది కాదన్నారు. రెండవ ఏఎన్ఎం లకు 11వపీఆర్సీ ప్రకారం వేతనం రూ.31,100లతోపాటు డీఏ,హెచ్‌ఆర్ఏ,ఇతర అలవెన్సులను క్రమబద్ధీకరించాలన్నారు.వ్యాక్సిన్ అలవెన్స్ రూ.500 లు, యూనిఫామ్ అలవెన్స్ రూ.2500, ఇవ్వాలని కోరారు. 180 రోజుల వేతనంతో కూడిన మెటర్నిటీ , మెడికల్ లీవులు ఇవ్వాలని డిమాండ్ చేశారు.నైట్ డ్యూటీలు, ఓడీ డ్యూటీలు రద్దు చేయాలని, బదిలీల అవకాశం కల్పించాలని, విధి నిర్వహణలో చనిపోయిన వారికి ఎక్స్ గ్రేషియా చెల్లించాలని, ఆరోగ్య భీమా సౌకర్యం కల్పించి ఆదుకోవాలని ఆయన డిమాండ్ చేశారు. రాష్ట్రవ్యాప్తంగా రెండవ ఏఎన్ఎంలు చేస్తున్న నిరవధిక సమ్మె పై ప్రభుత్వం వెంటనే స్పందించాలన్నారు. లేనిచో సమ్మెను ఉధృతం చేస్తామని ప్రభుత్వాన్ని హెచ్చరించారు.ఈ సమావేశంలో సీఐటీయూ జిల్లా సహాయ కార్యదర్శి నల్ల వెంకటయ్య, బిజిలి లింగయ్య, వెంకటేశం, ఎండి రహీం, తదితరులు పాల్గొన్నారు.

మొబైల్ మిస్ అయితే సీఈఐఆర్ లో ఫిర్యాదు చేయండి

- జిల్లావ్యాప్తంగా 193 ఫోన్లు బాధితులకు అప్పగింత
- అన్ని పోలీస్‌స్టేషన్‌లో శిక్షణ పూర్తి
- ఎస్పీ అపూర్వరావు

నవతెలంగాణ-నల్గొండ కలెక్టరేట్

మొబైల్ ఫోన్ పోయిన,చోరికి గురైనా www.ceir.gov.in పోర్టల్ నందు పిర్యాదు చేసుకోవడం ద్వారా సులువుగా కనిపెట్టవచ్చునని జిల్లా యస్.పి అపూర్వరావు శనివారం ఒక ప్రకటనలో తెలిపారు.
సీఈఐఆర్ పోర్టల్ ద్వారా జిల్లా వ్యాప్తంగా వివిధ పోలీస్ స్టేషన్ పరిధిలో పోగొట్టుకున్న,చోరికి గురైన 193 మొబైల్ ఫోన్లను వెతికి బాధితులకు అందజేసినట్లు పేర్కొన్నారు. పోయిన లేదా దొంగలించబడిన మొబైల్ ఫోన్లను త్వరితగతిన పట్టుకోవడానికి సీఈఐ ఆర్ (సెంట్రల్ ఎక్విప్మెంట్ ఐడెంటిటీ రిజిస్టర్) అనే వెబ్ సైట్ లో సంబంధిత వివరాలను నమోదు చేసుకున్నట్లైతే అలాంటి మొబైల్స్ ను పోర్టల్ ద్వారా సులభంగా స్వాధీనం చేసుకునే ఆస్కారం ఉంటుందని తెలిపారు. పోర్టల్ ఆవశ్యకతను తెలుపుతూ ప్రజలకు అవగాహన కల్పిస్తున్నమని, ఎవరైతే వినియోగదారులు పోయిన మొబైల్స్ వివరాలను ఈ రిపోర్టర్ లో నమోదు చేసుకోవడం వల్ల సులువుగా గుర్తించనున్నట్టు తెలిపారు.





నైపుణ్యం గల విద్యార్థులకు సర్వత్ర ఉన్నత ఉద్యోగ అవకాశాలు

- ఎంజీయూ ప్లేస్‌మెంట్ సెల్ డైరెక్టర్ డాక్టర్ ప్రశాంతి

నవతెలంగాణ-నార్కట్‌పల్లి

నైపుణ్యం గల విద్యార్థులకు సర్వత్ర ఉన్నత ఉద్యోగ అవకాశాలు. లభిస్తాయని ఎంజీయూ ప్లేస్మెంట్ సెల్ డైరెక్టర్ డాక్టర్ వై ప్రశాంతి. పేర్కొన్నారు.ఎంజీయు ప్లేస్మెంట్ సెల్ ఆధ్వర్యంలో శనివారం నిర్వహించిన ప్లేస్మెంట్ డ్రైవ్ కు విశేష స్పందన లభించినట్లు డైరెక్టర్ వై.ప్రశాంతి తెలిపారు. ప్రముఖ అంతర్జాతీయ సంస్థలైన టీసీఎస్, యాక్సెంచర్, జన్ పాక్ట్, టెక్ మహేంద్ర సంస్థలు విచ్చేసి క్యాంపస్ ఆవరణలో ఇంటర్వ్యూలు నిర్వహించారు. మొత్తం 520 మంది ఉద్యోగార్థులు హాజరుకాగా 270 మంది షార్ట్ లిస్ట్ అయినట్లు తెలిపారు. ఈ సందర్భంగా డైరెక్టర్ మాట్లాడుతూ విద్యార్థులు ఉద్యోగ నైపుణ్యాలను మెరుగుపరచుకొని అందుబాటులో ఉన్న అవకాశాలను చేజిక్కించుకోవాలని కోరారు.ఈ కార్యక్రమంలో ఆయా సంస్థల ప్రతినిధులు అనిల్, శివరాజ్ తదితరులు పాల్గొన్నారు.

నూతన జాతీయ విద్యావిధానం రద్దు చేయాలి

నవతెలంగాణ-తిరుమలగిరిసాగర్



నూతన జాతీయ విద్యా విధానం రద్దుకై విద్యార్థులు పోరాటంలో రావాలని తెలంగాణ గిరిజన సంఘం జిల్లా కార్యదర్శి కొర్ర శంకర్ నాయక్ ,ఎస్ఎఫ్ఐ నాగార్జునసాగర్ డివిజన్ కార్యదర్శి కోరే రమేష్ కోరారు.శనివారం మండలంలోని శ్రీనివాస ఫంక్షన్ హాల్ లో భారత విద్యార్థి ఫెడరేషన్ (ఎస్ఎఫ్ఐ) మండల మహాసభను నిర్వహించారు. మహాసభ ప్రారంభ సూచికగా ఎస్ఎఫ్ఐ డివిజన్ అధ్యక్షులు నల్లబెల్లి జగదీష్ ఎస్ఎఫ్ఐ జెండాను ఆవిష్కరించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మోడీ కేంద్ర ప్రభుత్వం తీసుకు వస్తున్న నూతన జాతీయ విద్యా విధానాన్ని, విద్యార్థులు స్వాతంత్ర ఉద్యమ స్ఫూర్తితో పోరాడాలన్నారు.నేడు దేశంలో ఎవరికి స్వేచ్ఛ లేకుండా పోయిందన్నారు .బిజెపి ప్రభుత్వాన్ని ఎవరైనా ప్రశ్నిస్తే వారు దేశద్రోహులు అని వాళ్ళని జైలుకు పంపుతున్నారన్నారు. విద్యార్థులకు ఫీజులు పెంచి యూనివర్సిటీల కోర్సులను మూసి వేస్తూ నూతన జాతీయ విద్యా విధానం పేరుతో యూనివర్సిటీల అటానామి దెబ్బతీసి ఎన్డీఏ కిందికి తెచ్చి విద్య ప్రైవేటీకరణ చేస్తున్నారని విమర్శించారు. అనంతరం ఎస్ఎఫ్ఐ నూతన మండల కమిటీ అధ్యక్ష కార్యదర్శులుగా పుట్ట గోపి రమావత్ రంగాతో పాటు 10 మంది సభ్యులను ఎన్నుకున్నారు.ఈ కార్యక్రమంలో కల్లుగీత కార్మిక సంఘం రాష్ట్ర కమిటీ సభ్యులు వేములకొండ పుల్లయ్య, వ్యవసాయ కార్మికసంఘం రాష్ట్ర కమిటీ సభ్యులు జటావత్ రవినాయక్,తెలంగాణ గిరిజన సంఘం జిల్లా సహాయ కార్యదర్శి కుర్ర రాజునాయక్ , ఐద్వాం మండల అధ్యక్షురాలు విజయ ,శ్రీను ,డివిజన్ కమిటీ సభ్యులు చందు ,దోసపాటి నవీన్ ,గోపి, రంగా సాయ తదితరులు పాల్గొన్నారు.

రజకుల సంక్షేమానికి ప్రభుత్వం కృషి

నవతెలంగాణ-నకిరేకల్

రజకుల సంక్షేమానికి ప్రభుత్వం కృషి చేస్తుందని ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య పేర్కొన్నారు. శనివారం నకిరేకల్ మున్సిపాలిటీ కేంద్రంలో రూ.2 కోట్లతో నిర్మించనున్న దోబీ ఘాట్ నిర్మాణానికి భువనగిరి ఎమ్మెల్యే పైళ్ల శేఖర్ రెడ్డి, దేవరకొండ ఎమ్మెల్యే రమవత్ రవీంద్ర నాయక్ లతో కలిసి శంకుస్థాన చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అన్ని కులాలు, కుల వృత్తులను కాపాడేందుకు సీఎం కేసీఆర్ ఎన్నో పథకాలు అమలు చేస్తున్నారన్నారు. రజకులకు 250 యూనిట్ల వరకు ఉచితంగా విద్యుత్ అందిస్తున్నామని పేర్కొన్నారు. సీఎం కెసిఆర్ రజకులకు హైదరాబాద్ లో 3ఎకరాల స్థలం ఇచ్చి వారి ఆత్మగౌరం నిలబెట్టడడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ రాచకొండ శ్రీనివాస్ గౌడ్, వైస్ చైర్మన్ మురారి శెట్టి ఉమా రాణి కృష్ణమూర్తి, ఈ ఈ సత్యనారాయణ, డి ఈ మనోహర, ఏఈ గౌతమ్ రాజ్, రజక సంఘం గౌరవ అధ్యక్షులు యాసారపు అంతయ్య, యాసారపు నాగయ్య అధ్యక్షులు పగిళ్ల వెంకన్న,ఉపాధ్యక్షులు యాసారపు శ్రీను, చెరుకు వీరయ్య, ప్రతినిధులుయాసారపు వెంకన్న, శ్రీను, సతీష్, పెద్ద నాగయ్య పాల్గొన్నారు.

వీధి వ్యాపారులకు గుర్తింపు కార్డులు జారీ

- అదనపు కలెక్టర్ హేమంత్ కేశవ్‌పాటిల్

నవతెలంగాణ-నల్గొండ కలెక్టరేట్

ప్రధానమంత్రి స్ట్రీట్ వెండర్స్ ఆత్మ నిర్భర్ నిధి పథకం కింద కరోనా సమయంలో జీవనోపాధి కోల్పోయిన వీధి వ్యాపారులకు బ్యాంకుల ద్వారా ప్రత్యేక సూక్ష్మరుణ సౌకర్యం కల్పించుటకు నల్లగొండ జిల్లాలోని 8 మున్సిపాలిటీలలో 21971 మంది వీధి వ్యాపారులపై సర్వే చేసి గుర్తింపు కార్డులు జారీ చేసినట్లు జిల్లా అదనపు కలెక్టర్ హేమంత్ కేశవ్ పాటిల్ శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. మిషన్ డైరెక్టర్ మెప్మా హైదరాబాద్ వారు జిల్లాలోని 8 మున్సిపాలిటీలలో నూతనంగా 1 వ విడత నందు 51 01 మందిని, 2వ విడత నందు 46 41 మందిని, 3వ విడత నందు 15 76 మంది వీధి వ్యాపారులకు బ్యాంకు రుణాలు మంజూరు చేయుటకు లక్ష్యాలు కేటాయించినట్లు పేర్కొన్నారు. జిల్లాలోని అర్హులైన వీధి వ్యాపారులు సంబంధిత మున్సిపాలిటీలలో మెప్మా విభాగం నందు సంబంధిత ఇన్చార్జిలను సంప్రదించి దరఖాస్తులు చేసుకొని పథకాన్ని సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు. నల్లగొండ మున్సిపాలిటీకి సంబంధించి ఇన్చార్జి అధికారి సిహెచ్. శ్రీనివాస్, మిర్యాలగూడ, నందికొండ పి. బక్కయ్య, దేవరకొండ ఈ. జగమంతు, చండూరు, చిట్యాల ఎస్. సరిత, హాలియా జీ. వసంత్ కుమార్, నకిరేకల్ సిహెచ్. పద్మ ను సంప్రదించాలని తెలిపారు.

రాములుకు నివాళులు

నవతెలంగాణ-కేతెపల్లి

కేతపల్లి మండలం, చెరుకుపల్లి గ్రామ సర్పంచ్ బోస్క ప్రసాద్ తండ్రి గారైన బోస్క రాములు అనారోగ్యంతో మృతి చెందాడు. శనివారం కాంగ్రెస్ పార్టీ నకిరేకల్ నియోజకవర్గ ఇన్‌చార్జి దైద రవీందర్ అతని మృతదేహం పై పూలమాలలు వేసి నివాళులర్పించారు. నివాళులర్పించిన వారిలోమాజీ సింగిల్ విండో చైర్మన్ గార్లపాటి రవీందర్ రెడ్డి గ్రామ శాఖ అధ్యక్షులు చిరంజీవి, మన్నెం ఉపేందర్ రెడ్డి, సీతారాం రెడ్డి,మాజీ సర్పంచ్ దొనాల సాయి రెడ్డి, ఎన్ యస్ యు ఐ కిరేకల్ నియోజక వర్గ ఇంఛార్జి అల్లి అంజన్ కుమార్ యాదవ్,సతీష్, నరేష్ పాల్గొన్నారు.



మిర్యాలగూడలో..

టీడీపీ రాష్ట్ర అధ్యక్షుడు జ్ఞానేశ్వర్ ముదిరాజ్ జన్మదిన వేడుకలు

నవతెలంగాణ-చింతపల్లి

మండలంలోని మాల్‌లో టీడీపీ రాష్ట్ర అధ్యక్షులు కాసాని జ్ఞానేశ్వర్ ముదిరాజ్ పుట్టినరోజు వేడుకలు శనివారం ఘనంగా నిర్వహించారు సందర్భంగా మండలవ్యాప్తంగా టీడీపీ శ్రేణులు మాల్ వెంకటేశ్వర్‌నగర్‌లో సాగర్ హైవేపై కేక్ కట్ చేసి పండ్లు పంపిణీ చేశారు.ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షుడు యాచారం. రవీందర్‌గౌడ్, జిల్లా సీనియర్ నాయకులు వుప్పలరమేష్, గోడకొండ గ్రామ శాఖ అధ్యక్షుడు రెడ్డగోని పెద్దయ్య, దోటి సంతోష్, వర్కాల యాదగిరి పాల్గొన్నారు.

మిర్యాలగూడరూరల్: తెలంగాణ తెలుగుదేశం రాష్ట్ర అధ్యక్షుడు కాంసాని జ్ఞానేశ్వర్ జన్మదిన వేడుకలను పార్టీ పట్టణ కన్వీనర్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు.కేక్ కట్ చేసి కార్యకర్తలకు పంపిణీ చేశారు.ఈ కార్యక్రమంలో రాష్ట్ర మైనార్టీ సెల్ ఉపాధ్యక్షుడు నసీరుద్దీన్ బాబా, మండల పార్టీ కన్వీనర్ చిలకల వెంకన్న, రాష్ట్ర టిఎన్టియుసి పోలీట్ బ్యూరో కార్యదర్శి ఉప్పలపాటి గోపాలకృష్ణ, రాష్ట్ర దళిత అధికార ప్రతినిధి నూకపంగు కాశయ్య, రాష్ట్ర బీసీ సెల్ కార్యదర్శి గంధం శ్రీనివాస్, టిఎన్ఎస్ఎఫ్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు మచ్చ సైదులు, ఐటీడీపీ పార్లమెంట్ నాయకులు రావిరాల నాగేందర్, టీఎన్టీయూసీ నాయకులు బొట్టు వెంకన్న, పట్టణ నాయకులు వెంకటేశ్వర్లు, శంకరరావు, రమేష్ నాయక్, గంధం సత్యనారాయణ పాల్గొన్నారు.

భూసాముల పాలిట సింహం స్వప్నం సర్దార్ సర్వాయి పాపన్న

నవతెలంగాణ-చింతపల్లి



భూస్వాముల పాలిట సింహ స్వప్నం సర్వాయి పాపన్నగౌడ్ అని సీపీఐ(ఎం) మండల కార్యదర్శి, కల్లు గీత కార్మికుల జిల్లా ఉపాధ్యక్షుడు ఉడుగుంట్ల రాములు, గౌడ కల్లు గీత కార్మికుల సంఘం మండల అధ్యక్షులు అనంతుల వెంకటయ్యగౌడ్ అన్నారు. శనివారం చింతపల్లి మండలంలోని గోడుకొండ్ల, కురుమేడు, చింతపల్లి,కుర్మపల్లి తదితర గ్రామాలలో పాపన్నగౌడ్ 373 వ జయంతి ఉత్సవాలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ 16వ శతాబ్దంలో మొఘల్ సామ్రాజ్య మలిదశలో తండెత్తిన విప్లవ వీరుడు సర్దార్ సర్వాయి పాపన్నగౌడ్ అని అన్నారు.ఈ కార్యక్రమంలో గౌడ గీత కార్మికుల జిల్లా కన్వీనర్ అనంతుల పెద్ద జంగయ్యగౌడ్, అనంతల పెద్ద మల్లేష్ గౌడ్, మాజీ సర్పంచ్ గౌని జంగయ్యగౌడ్, మాజీ ఎంపీటీసీ పందుల యాదయ్య గౌడ్ అనంతుల దుర్గయ్యగౌడ్, పడకండి మదర్‌గౌడ్, జెల్లా నర్సింహగౌడ్, పందుల శ్రీనివాస్ ,అల్వాల శ్రీకాంత్, తదితరులు పాల్గొన్నారు.

సీజనల్ వ్యాధుల పట్ల జాగ్రత్తగా ఉండాలి

నవతెలంగాణ-దేవరకొండ

సీజనల్ వ్యాధుల పట్ల జాగ్రత్తగా ఉండాలని మైనంపల్లి ఎంపీటీసీ కొర్ర గౌతమిరాంసింగ్‌నాయక్ అన్నారు.శనివారం దేవరకొండ మండలం మైనంపల్లి గ్రామంలో పల్లె దవాఖాన ఆధ్వర్యంలో ప్రజలకు అవగాహన కల్పించారు.ఈసమావేశంలో ఉపసర్పంచ్ వెంకట్, ఎం ఎల్‌హెచ్‌పీ స్వాతి, ఆశావర్కర్స్ ధనమ్మ,ఝాన్సీ, అంగన్వాడీ టీచర్ కమలమ్మ, ప్రధానోపాధ్యాయులు కాలేబు పాల్గొన్నారు.



మహిళపై దాడి చేసిన పోలీసులపై చర్యలు తీసుకోవాలి

నవతెలంగాణ-మిర్యాలగూడ

గిరిజన మహిళపై థర్డ్ డిగ్రీ చేసిన ఎల్ బి నగర్ పోలీస్ లపై చర్యలు తీసుకోవాలని ఎల్‌హెచ్‌పీఎస్ ఆధ్వర్యంలో శనివారం ఆర్డీఓ కార్యాలయం ఎదుట ధర్నా నిర్వహించారు.ఈ సందర్భంగా ఆ సంఘం జిల్లా అధ్యక్షులు ధనావత్ సిద్ధు నాయక్ మాట్లాడుతూ గిరిజన మహిళపై దాడి చేసిన పోలీసులపై ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ కేసు నమోదు చేయాలని డిమాండ్ చేశారు. వెంటనే అరెస్ట్ చేసి కఠినంగా శిక్షించాలన్నారు.ఆరోజు నైట్ డ్యూటీలో ఉన్న పోలీసు ఉన్నతాధికారులను సర్వీస్ నుండి తొలగించాలన్నారు.సమాజాన్ని కాపాడాల్సిన రక్షక భటులే ఇటువంటి చర్యలకు పాల్పడడం విచారకరమన్నారు.ఈ కార్యక్రమంలో ఎల్‌హెచ్‌పీఎస్ నాయకులు పాల్గొన్నారు.

స్నేహితుని కుటుంబానికి చేయూత

నవతెలంగాణ- మునుగోడు

విద్యార్థి దశ నుండి కలిసి ఉన్న స్నేహితుడు ఆర్థిక ఇబ్బందులతో అప్పుల బాధ భరించలేక మండలంలోని కొరటికల్ గ్రామానికి చెందిన అన్నం కృష్ణయ్య ఇటీవల పురుగుల మందు తాగి ఆత్మహత్య చేసుకున్నాడు.ఆర్థిక ఇబ్బందుల్లో ఉన్న స్నేహితుడి కుటుంబానికి అండగా ఉండేందుకు 2008 లో తమ తోపాటి పదవ తరగతి చదువుకున్న స్నేహితులురూ.20 వేల ఆర్థిక సహాయాన్ని కృష్ణయ్య కుటుంబానికి అందజేశారు . ఈ కార్యక్రమంలో పాల్గొన్నవారు ఎల్లంకి శ్రీశైలం బోనగిరి నరసింహ , మాలిగా స్వామి , చిల్వేరు లింగస్వామి , దండు వెంకటరమణ తదితరులు పాల్గొన్నారు.



ఆశాకార్యకర్తకు రూ.10 లక్షల ఎక్స్‌గ్రేషియా ఇవ్వాలి

నవతెలంగాణ-మిర్యాలగూడ

రఘునాథపాలెం మండలం కేవీ బంజారావద్ద ఆశావర్కర్ మాలోతు విజయ రోడ్డు ప్రమాదంలో మృతి చెందిందని, ఆమె కుటుంబానికి రూ.10 లక్షల ఎక్స్‌గ్రేషియా ఇవ్వాలని సీఐటీయూ జిల్లా సహాయ కార్యదర్శి డాక్టర్ మల్లు గౌతమ్‌రెడ్డి కోరారు. పట్టణంలోని ప్రకాష్‌నగర్ అర్బన్ ప్రైమరీ హెల్త్ సెంటర్‌లో శనివారం ఆశావర్కర్లు సంతాపం తెలిపారు. చనిపోయిన ఆశార్కర్ కుటుంబాన్ని ప్రభుత్వం ఆదుకోవాలని కోరారు.ఆమె డ్యూటీకి వెళ్తున్న సందర్భంగా ప్రమాదం జరిగి మృతి చెందిందని తెలిపారు.అంత్యక్రియలకు రూ.30 వేలు ఇవ్వాలని కోరారు.ఆమె కుటుంబానికి ఇన్సూరెన్స్ సౌకర్యం అమలు చేయాలని కోరారు.ఈ కార్యక్రమంలో సీఐటీయూ ఆశావర్కర్స్ జిల్లా నాయకురాలు స్వర్ణ, జ్యోతి, తాహెరా, మంగతయారు, రాజేశ్వరి, సరస్వతి తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా డాక్టర్ సత్యనారాయణ జయంతి

నవతెలంగాణ-మాడుగులపల్లి

మండల కేంద్రంలోని ప్రాథమిక పాఠశాలలో శనివారం తెలంగాణ బహుజన రాష్ట్ర సమితి జిల్లా ఇన్‌చార్జి పుల్లెంల సతీష్ ఆధ్వర్యంలో వైద్య రత్న అవార్డు గ్రహీత డాక్టర్ కర్ణం సత్యనారాయణ జయంతి సందర్భంగా చిత్రపటానికి పూలమాలలేసి నివాళులర్పించారు.అనంతరం చిన్నారులకు అరటిపండ్లు పంపిణీ చేశారు.ఈ కార్యక్రమంలో అరుణ్, పాషా,అరుణ్, మహేష్,శివ,రాకేష్,గౌతమ్ తదితరులు పాల్గొన్నారు.

బుద్ధవనాన్ని సందర్శించిన టూరిజం ప్రిన్సిపల్ సెక్రెటరీ

నవతెలంగాణ-నాగార్జునసాగర్

నాగార్జునసాగర్ బుద్ధవనాన్ని తెలంగాణ టూరిజం ప్రిన్సిపల్ సెక్రెటరీ శైలజరామన్ శనివారం సందర్శించారు.బుద్ధవనంలో ఆమె విలేకర్లతో మాట్లాడారు.టూరిజం పరంగా,ఆధ్యాత్మికంగా బుద్ధవనం ప్రత్యేక అధికారి మల్లేపల్లి లక్ష్మయ్య బుద్ధవనాన్ని సుందరంగా తీర్చిదిద్దారన్నారు.బుద్ధవనంలో జాతకవనం,చరిత్రవనం, బుద్ధుడి స్టార్స్, పెద్దస్తూపం కట్టడం జరిగిందని వీటితోపాటు ఆధ్యాత్మికంగా అభివృద్ధి చెందాలని వివిధ దేశాల నుండి మహా బోధిలు బుద్ధవనం సందర్శనకు ఆసక్తి చూపుతున్నారని తెలిపారు.బుద్ధవనంలో వాకింగ్ ట్రాక్, బైకింగ్ ట్రాక్ ఏర్పాట్లు చేయనున్నట్లు తెలిపారు.అనంతరం హిల్‌కాలనీలోని విజయవిహార్‌ను సందర్శించారు.ఈ కార్యక్రమంలో బుద్ధవనం ప్రత్యేకాధికారి మల్లేపల్లి లక్ష్మయ్య, బుద్ధవనం ఓఎస్‌డీ సుధన్‌రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

నిబంధనలు పాటించి సర్దుబాటు చేశా

నవతెలంగాణ-మిర్యాలగూడ

ఉపాధ్యాయుల డిప్యూటేషన్ విషయంలో నిబంధనలో పాటించానని ఎంఈఓ బాలాజీ నాయక్ తెలిపారు. శనివారం తన ఎంఆర్సి భవనంలో ఆయన విలేకర్లతో మాట్లాడారు.తాను ఆరు మండలాలకు ఇన్‌చార్జి ఎంఈఓగా బాధ్యతలు నిర్వర్తిస్తున్నానని తెలిపారు ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు పిల్లలు లేని పాఠశాలలను గుర్తించి అక్కడ పనిచేసే ఉపాధ్యాయులను వేరే పాఠశాలకు డిప్యూటేషన్‌పై పంపేందుకు సూచించారని తెలిపారు. ప్రాథమిక పాఠశాలలో 10 లోపు పిల్లలను పాఠశాలలను, ఐదు పిల్లలు తక్కువగా ఉన్న ప్రాథమిక ఉన్నత పాఠశాలలు, 30 మంది లోపు తక్కువ ఉన్నత పాఠశాలలో గుర్తించి దానికి సమీపంలో ఉన్న పాఠశాలను ఆ పాఠశాలలో విలీనం చేస్తున్నట్లు తెలిపారు. పిల్లలు లేని పాఠశాలలను గుర్తించేందుకు ప్రధానోపాధ్యాయులతో సమావేశాలు నిర్వహించి అవగాహన కల్పించాలని చెప్పారు. ఆయా మండలాల్లో ఉపాధ్యాయులను సర్దుబాటు చేసేందుకు తీసుకున్నట్టు తెలిపారు. ఉన్నతాధికారులు ప్రజాప్రతినిధుల ఒత్తిడి మేరకు యుపిఎస్ ఐలాపురం నుండి తిరుమలగిరి సాగర్ కు సర్దుబాటు చేశానని పిల్లలేని యూపీఎష్ రూప్లాతండా పాఠశాల నుండి చెన్నయ్యపాలెంకు గణిత ఉపాధ్యాయుడిని సర్దుబాటు చేశామన్నారు.కేవలం 6, 7 మంది పిల్లలు మాత్రమే ఉన్న బాలెంపల్లి పాఠశాల నుండి శెట్టిపాలెంకు సర్దుబాటు ఇచ్చినట్టు తెలిపారు.తిమ్మాపురం పాఠశాల నుండి ఒక టీచర్‌ను ప్రభుత్వ ఉన్నత పాఠశాలకు సర్దుబాటు చేశానని తెలిపారు. క్లస్టర్ పరిధిలో కాకుండా అనధికారికంగా చేసిన సద్దుబాట్లను రద్దు చేస్తానని తెలిపారు. డిప్యూటేషన్‌పై కొందరు అసత్యపు ఆరోపణలు చేస్తున్నారని అవినీతికి పాల్పడినట్లు ప్రచారం చేస్తున్నారని, అందులో వాస్తవం లేదన్నారు. తాను ఎక్కడైనా అవినీతికి పాల్పడినట్లు రుజువు చేస్తే దేనికైనా సిద్ధమని చెప్పారు.

మరో రెండు ఆరోగ్య ఉపకేంద్రాలు మంజూరు

నవతెలంగాణ-నకిరేకల్

నకిరేకల్ నియోజకవర్గంలో మరో రెండు ఆరోగ్య ఉపకేంద్ర భవనాల నిర్మాణాలకు నిధులు మంజూరయ్యాయని స్థానిక ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య పేర్కొన్నారు. శనివారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ నియోజకవర్గ పరిధిలోని చిట్యాల మండలంలో చిన్న కాపర్తి, తాళ్లవెల్లంల ఆరోగ్య ఉపకేంద్ర భవన నిర్మాణాలకు రూ. 20 లక్షల చొప్పున మొత్తం రూ. 40 లక్షలు మంజూరయ్యాయని తెలిపారు. నిధుల మంజూరు చేసిన వైద్య ఆరోగ్యశాఖ మంత్రి హరీష్ రావుకు ఆయన ధన్యవాదాలు తెలిపారు.

స్వచ్ఛంద సంస్థల నుండి దరఖాస్తుల ఆహ్వానం

నవతెలంగాణ- నల్గొండ కలెక్టరేట్

నల్లగొండ జిల్లాలో వైయవృద్ధుల సంక్షేమం కోసం వయోవృద్ధుల ఆశ్రమంకో మేనేజ్మెంట్ పద్ధతి పై గ్రాంట్ ఇన్ ఎయిర్ సపోర్ట్ తో నిర్వహించుటకు స్వచ్ఛంద సంస్థల నుండి దరఖాస్తు కోరుతున్నట్లు ఐసిడిఎస్ పిడి కృష్ణవేణి శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈనెల 21 నుండి సెప్టెంబర్ 4 సాయంత్రం 5 గంటల వరకు జిల్లా సంక్షేమ అధికారి మహిళా, శిశు, దివ్యాంగుల, వయోవృద్ధుల సంక్షేమ శాఖ కార్యాలయంలో దరఖాస్తులను అందజేయాలని తెలిపారు. దరఖాస్తు తో పాటు తెలంగాణ సొసైటీ చట్టం 2001 ప్రకారం సొసైటీ ధ్రువీకరణ పత్రం, బైల. చివరి మూడు సంవత్సరాల ఆడిట్ రిపోర్ట్ లు, వయవృద్ధులకు మూడు సంవత్సరాల సేవ చేసిన అనుభవ పత్రం, 12a ధృవపత్రం జత చేయాలని తెలిపారు.

పాఠశాలకు మైక్ సెట్,కుర్చీలు బహూకరణ

నవతెలంగాణ-నకిరేకల్

మండలంలోని పాలెం గ్రామ ప్రాథమికోన్నత పాఠశాలకు ఆ గ్రామ వాస్తవ్యుడు ఎల్ఐసి రిటైర్డ్ సెక్రటరీ ఏర్పుల నరసయ్య శనివారం పాఠశాలకు మైక్ సెట్, కుర్చీలను బహూకరించారు. ఈ సందర్భంగా నరసయ్యను పాఠశాల ప్రధానోపాధ్యాయుని ఆధ్వర్యంలో అభినందించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు వంటల వెంకటేశ్వర్లు, ఉపాధ్యాయులు నరసింహమూర్తి, నరసయ్య, సుష్మ, యాదమ్మ పాల్గొన్నారు.

IN THE COURT OF THE HON'BLE I ADDL. JUNIOR CIVIL JUDGE, RANGA REDDY DISTRICT, AT: RAJENDRA NAGAR
IA NO 393 OF 2023
IN
O.S.NO. 810 OF 2022

Between:
Sri. Gade Anand & Ors. ...Plaintiffs
AND
The Commissioner, Manikonda Municipality & Ors. ....Defendants

To:
All Concerned

Please take notice that the above named Petitioners have filed the above suit for Declaration Vide O.S.No.810 of 2022, in respect of Petition schedule property 2 i.e. All that the piece and parcel of Plot bearing No.207, in Sy. No. 208/P, 207, 211 admeasuring East to West (45.0) Feet, North to South (30.0) Feet, total 1350 Sq. Feet equal to 150 Sq. Yards equal to 125.419 Sq. Meters, situated at Polepally Ramnagar Village, Chintapally Mandal, Nalgonda District, Telangana State. Hence if any person has any objection, may appear before this Hon'ble court on **08.09.2023 at. 10.30.a.m** either in person or through an Advocate. Otherwise the matter will be decided in favour of the petitioners.

(BY ORDER OF THE COURT)
M/s. HARI HARA KUMAR
V. LAXMI NARSIMHA RAO
Advocates,
H.No. 1-9-319/1/A, Vidyanagar, Hyderabad-44

అభివృద్ధిని చూసి బీఆర్ఎస్‌లోకి వలసలు

నవతెలంగాణ-కోదాడరూరల్

బీఆర్ఎస్ చేస్తున్న అభివృద్ధిని చూసి పార్టీలోకి వలసలు వెల్లువెత్తుతున్నాయని శాసనసభ్యులు బొల్లం మల్లయ్య యాదవ్ అన్నారు.శనివారం ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో మునగాల మండలంలోని నర్సింహులగూడెంకు చెందిన మాజీ సర్పంచ్ నందిపాటి వెంకయ్యతో పాటు 30 కుటుంబాలు, అనంతగిరి మండలకేంద్రానికి చెందిన చెందిన 50మంది ఎమ్మెల్యే సమక్షంలో బీఆర్ఎస్‌లో చేరారు.పార్టీలో చేరిన వారిలో కొప్పుల వీరయ్య, పిడమర్తి శీను, షేక్ సైదులు, బండి గోపి, చింతల మహేందర్, షేక్ కమల్, షేక్ చిన్న కమాల్, ఫిరంబి, 50 కుటుంబాలు ఉన్నారు.ఈ కార్యక్రమంలో మునగాల మండలఅధ్యక్షులు తొగరు రమేష్, అనంతగిరి సర్పంచ్ వేనెపల్లి వెంకటయ్య, మాజీ సర్పంచ్ వీరయ్య, గ్రామ శాఖ అధ్యక్షులు చార్లెస్, నాయకులు సుందర్‌రావు, వల్లపుశ్రీను, నాగేశ్వరరావు, నర్సింహులగూడెం గ్రామఅధ్యక్షులు మేరా, సర్పంచ్ మల్సూర్ పాల్గొన్నారు.

అన్నమయ్య భజన మండలి ఆధ్వర్యంలో హరినామ సంకీర్తన

నవతెలంగాణ-హుజూర్‌నగర్

పట్టణంలోని అన్నమయ్య భజన మండలి ఆధ్వర్యంలో యాదగిరిగుట్ట లక్ష్మీనరసింహస్వామి సన్నిధిలో శ్రావణమాసం ఆరంభం నుండి ముగింపు వరకు 30 రోజులు నిరంతరం హరినామ సంకీర్తన కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు గురువులు చిప్పిడి భిక్షం, అన్నమయ్య భజన మండలివ్యవస్థాపక అధ్యక్షుడు బాచిమంచి కొండయ్య శనివారం తెలిపారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ ప్రచార పరిషత్ తరపున ఈ కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు తెలిపారు.ఈ కార్యక్రమంలో గౌరవ అధ్యక్షురాలు గుండా సుశీల, కన్వీనర్ ఆకుల రాము, రజిని, వెన్న పద్మ, దామెర అనంతలక్ష్మి, పారేపల్లి సరస్వతి, బద్రీనాథ్, సుబ్బమ్మ, పెద్ద పుష్ప, ఆండాలు, రమణ తదితరులు పాల్గొన్నారు.

ఓటుహక్కును వినియోగించుకుందాం

• కలెక్టర్ ఎస్.వెంకట్రావు

నవతెలంగాణ-సూర్యాపేటకలెక్టరేట్

ఎన్నికల సమయంలో ఓటు హక్కు గల ప్రతిఒక్కరూ తమ ఓటును ఎలాంటి ఒత్తిళ్ల, ప్రలోభాలకు లోనుకాకుండా సక్రమంగా వినియోగించుకొని సమర్థవంతమైన నాయకత్వాన్ని ఎన్నుకోవడం ద్వారా దేశాన్ని అభివృద్ధి చేసుకుందామని కలెక్టర్ ఎస్.వెంకట్రావు అన్నారు.భారత ఎన్నికల సంఘం ఆదేశాల మేరకు శనివారం రాష్ట్రవ్యాప్తంగా నిర్వహించిన 5కె రన్ కార్యక్రమంలో జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాల నుండి పొట్టి శ్రీరాములు సెంటర్ మీదుగా మినీ ట్యాంక్బండ్ వరకు ఐ ఓట్ ఫర్ షూర్ నినాదంతో జిల్లా అదనపు కలెక్టర్ రెవెన్యూ ఏ వెంకట్‌రెడ్డి,డీఎస్పీ నాగభూషణం, జిల్లా అధికారులు, విద్యార్థినీ విద్యార్థులతో పాల్గొన్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ వెంకట్రావు మాట్లాడుతూ 18 ఏండ్లు నిండి ప్రతిఒక్కరూ బూత్ స్థాయి అధికారులు, ఆన్లైన్‌లో ఫారం 6 ద్వారా తమ వివరాలను నమోదు చేసుకుని ఓటుహక్కు పొందాలన్నారు.ఎన్నికల సమయంలో రాజకీయ పార్టీల ప్రలోభాలకు, ఒత్తిళ్లకు లోనుకాకుండా సరైన నాయకత్వాన్ని ఎన్నుకొని దేశాభివృద్ధికి తోడ్పడాలన్నారు.దేశాన్ని పాలించే నాయకులను ఎన్నుకునే హక్కు రాజ్యాంగం మనకు కల్పించిన వరమన్నారు.ఈ హక్కును సద్వినియోగం చేసుకొని సమర్థవంతమైన నాయకత్వాన్ని ఎన్నుకోవాలని



సూర్యాపేటలో..

తెలిపారు. దేశ ఆర్థిక, సామాజిక, రాజకీయాలలో ఓటు హక్కు ఎంతో విలువైన పాత్ర పోషిస్తుందని తెలిపారు.ఓటరు జాబితాలో మార్పులు, సవరణలు, తొలగింపుల కొరకు ప్రభుత్వం అవకాశం కల్పించడం జరిగిందని, ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు.ఈ కార్యక్రమంలో అన్ని శాఖల అధికారులు, ఉద్యోగులు, విద్యార్థినీ విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

ప్రజాస్వామ్యంలో ఓటరే గొప్ప నాయకుడు

కోదాడరూరల్: ప్రజాస్వామ్యంలో ఓటరే గొప్ప నాయకుడని ఆర్డీఓ కిశోర్‌కుమార్ అన్నారు.శనివారం పట్టణంలో ఓటు హక్కు వినియోగించుకోవడంపై, ప్రజల్లో అవగాహన తీసుకురావడానికి విద్యార్థులతో 5కేరన్, మానవహారం,ఓటరు ప్లెడ్జ్ కార్యక్రమాలను నిర్వహించి మాట్లాడారు.ఓటు హక్కు జన్మ హక్కు అంటూ ఓటు హక్కు వినియోగించడం పై ప్రజల్లో అవగాహన తీసుకుని రావాలి అని, నేను కచ్చితంగా ఓటు వేస్తాను అని ప్రజల్లో అవగాహన కల్పిస్తూ విద్యార్థులు ప్లకార్డులతో బారీ ర్యాలీ నిర్వహించారు.ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ మహేశ్వర్‌రెడ్డి, టౌన్ పోలీసులు,తహసీల్దార్లు, ఎంపీడీఓలు, ఎంపీఓలు, డిగ్రీ,ఇంటర్ కళాశాలల విద్యార్థులు పాల్గొన్నారు.

తుంగతుర్తి: పటిష్టమైన ప్రజాస్వామ్య నిర్మాణానికి ఓటు వజ్రాయుధంలాంటిదని డిప్యూటీ తహసీల్దార్ హరిశ్చంద్రప్రసాద్ అన్నారు.ఓటు హక్కు ప్రాధాన్యత,వినియోగం, ఓటరు నమోదు కార్యక్రమాలపై శనివారం నియోజకవర్గ కేంద్రంలో 5కే రన్ ద్వారా అవగాహన కల్పించి మాట్లాడారు.ఈ కార్యక్రమంలో రెవెన్యూ ఇన్‌స్పెక్టర్లు రవీందర్‌రెడ్డి, మహమూద్‌అలీ, కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు కొండగడుపుల యాకయ్య,టీవీ.నాయక్, సుభాషిని, మద్దికుంట్ల శ్రీనివాస్ పాల్గొన్నారు.



ఘనంగా ఫొటోగ్రఫీ దినోత్సవం

నవతెలంగాణ-కోదాడరూరల్

పట్టణంలోని అంజలి ఫొటో స్టూడియో వద్ద కోదాడ ఫొటోగ్రాఫర్స్ అసోసియేషన్ అధ్యక్షులు పిల్లుట్ల వెంకట్ ఆధ్వర్యంలో ప్రపంచ ఫొటోగ్రఫీ దినోత్సవాన్ని శనివారం ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా ఫొటోగ్రఫీ పితామహుడు డాగురె చిత్రపటానికి పూలమాలలేసి నివాళులర్పించారు. అనంతరం సీనియర్ ఫొటోగ్రాఫర్లు బొమ్మల వెంకన్న, జూలూరు బస్వాచారి, నక్క సురేష్ బాబు, సాయి, వంశీ, రాంబాబులను ఘనంగా శాలువా, బొకేలతో సత్కరించారు. అనంతరం నూతన అధ్యక్షుడు పిల్లుట్ల వెంకట్‌ను జూలూరు బసవయ్య తదితర ఫొటోగ్రాఫర్లు శాలువాతో సత్కరించారు.కేక్ కట్ చేసి ప్రపంచఫొటోగ్రఫీ దినోత్సవ శుభాకాంక్షలు తెలుపుకున్నారు.ఈ సందర్భంగా అధ్యక్షుడు పిల్లుట్ల వెంకట్ మాట్లాడుతూ కుటుంబ భరోసాలో చేరని ఫొటోగ్రాఫర్ల కుటుంబ భరోసాలో చేరాలని, అదేవిధంగా ఇప్పుడు కొత్త పథకంలో ఫొటోగ్రాఫర్ భార్య కూడా కుటుంబ భరోసాలో చేరాలని రాష్ట్ర,జిల్లా కమిటీ తెలిపిందన్నారు.ఈ కార్యక్రమంలో నర్సింహ, రమేశ్, నరేష్, నాగరాజు,ఎస్‌కె.ఖాదర్, అహ్మద్, శేషు, స్వామి, హనుమంతరావు, శ్రావణ్, మణి, నాగేందర్, గురునాథం, తదితర ఫొటోగ్రాఫర్లు పాల్గొన్నారు.

మద్దిరాల: మద్దిరాల మండల కేంద్రంలో ప్రపంచ ఫొటోగ్రఫీ దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు.ఫొటోగ్రఫీ జిల్లా ప్రచార కార్యదర్శి జాంబరపు అశోక్ ఫొటోగ్రఫీ జాతిపిత లూయిస్ డాగురె చిత్రపటానికి పూలమాలలేసి నివాళులర్పించడంతో పాటు జెండాను ఆవిష్కరించారు.ఈ కార్యక్రమంలో గౌరవ అధ్యక్షులు రామలింగం, మండల అధ్యక్షులు చిలువేరు వెంకన్న, ప్రచారకార్యదర్శి తేలుకుంట్ల ప్రభాకరాచారి,రేసు రవి, ఆకుల నరేష్, గుండ గాని లింగయ్య, జంబరపు సంపత్,తాళ్లపల్లి నారాయణ పాల్గొన్నారు.



వైద్యరంగంలో విప్లవాత్మకమైన మార్పులొచ్చాయి

• ఎమ్మెల్యే శానంపూడి సైదిరెడ్డి

నవతెలంగాణ-హుజూర్‌నగర్

నేడు సీఎం కేసీఆర్ పరిపాలనలో వైద్య రంగంలో విప్లవాత్మకమైన మార్పులు వచ్చాయని ఎమ్మెల్యే శానంపూడి సైదిరెడ్డి అన్నారు.శనివారం స్థానిక ప్రాంతీయ వైద్యశాలలో నవజాత శిశువుల వార్డు ఎన్‌బీఎస్‌యూను ప్రారంభించారు.అనంతరం ఆయన మాట్లాడుతూ వైద్య మంత్రిగా హరీష్‌రావు బాధ్యతలు చేపట్టిన అప్పటినుండి అన్ని ప్రభుత్వ వైద్యశాలలో వివిధ రకాలైన సేవలు అందుబాటులోకి వచ్చాయన్నారు.నేడు ప్రభుత్వ ఆస్పత్రుల్లో కార్పొరేట్ హాస్పిటలకు దీటుగా వైద్య సేవలందిస్తున్నారన్నారు.వివిధ రకాల వైద్య పరికరాలు కూడా ఆస్పత్రుల్లో అందుబాటులోకి వచ్చాయన్నారు.నేడు సూర్యాపేటలో జరిగే సీఎం బహిరంగ సభను జయప్రదం చేయాలని కోరారు.ఈ కార్యక్రమంలో ఆస్పత్రి సూపరింటెండెంట్ కరణ్, డాక్టర్ ప్రవీణ్‌కుమార్, రవికుమార్, జెడ్పీటీసీ కొప్పుల సైదిరెడ్డి, మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ కడియం వెంకట్‌రెడ్డి,హుజూర్‌నగర్ ఎంపీపీ గూడెపు శ్రీనివాస్,గరిడేపల్లి ఎంపీపీ పెండెం సుజాత శ్రీనివాస్‌గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

సెకండ్ ఏఎన్ఎంల శ్రమను ప్రభుత్వం గుర్తించాలి

నవతెలంగాణ-సూర్యాపేటకలెక్టరేట్

16 ఏండ్లుగా అరోగ్య తెలంగాణ నిర్మాణంలో భాగస్వామ్యమవుతున్న ద్వితీయ శ్రేణి ఏఎన్ఎంల శ్రమను, త్యాగాన్ని రాష్ట్ర ప్రభుత్వం గుర్తించి ప్రోత్సహించాలని, ఏఐటీయూసీ రాష్ట్ర కార్యదర్శి మేకల శ్రీనివాసరావు, తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం సూర్యాపేట జిల్లా ప్రధాన కార్యదర్శి ధూళిపాళ ధనుంజయ నాయుడు ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు.శనివారం సూర్యాపేట జిల్లా కలెక్టర్ కార్యాలయం ముందు జరుగుతున్న రెండు ఏఎన్ఎంల నిర్వాహక దీక్షకు ముఖ్య అతిధులుగా వారు హాజరై మాట్లాడారు.అనంతరం కలెక్టర్ కార్యాలయం ఎదుట గంట పాటు ధర్నా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఏఐటీయూసీ జిల్లా అధ్యక్షులు జడ శ్రీనివాస్,ఉపాధ్యక్షులు లతీఫ్,గౌరవ అధ్యక్షులు దంతాల రాంబాబు, ప్రాంతీయ కార్యదర్శి నిమ్మల ప్రభాకర్,వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షులు రాజు,సెకండ్ ఏఎన్ఎంల నాయకురాలు లక్ష్మీబాయి, స్వప్న, రమాదేవి,గోపమ్మ భారతి, వై.విజయ, పల్లవి, మాధవి, కవిత ,పద్మావతి, జయసుధ, సుకన్య నిర్మల, రజిని, రూప పాల్గొన్నారు.

సాగర్ ఎడమ కాలువకు నీరు విడుదల చేయాలి

నవతెలంగాణ-నేరేడుచర్ల

నాగార్జునసాగర్ ఎడమ కాల్వకు నీరు విడుదల చేసి రైతాంగాన్ని ఆదుకోవాలని రైతుసంఘం రాష్ట్ర కమిటీ సభ్యులు పారేపల్లి శేఖర్‌రావు, వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర కమిటీ సభ్యులు కొదమగుండ్ల నగేష్ ప్రభుత్వాన్ని కోరారు.శనివారం సీపీఐ(ఎం) కార్యాలయం అరిబండి భవన్‌లో విలేకర్లతో మాట్లాడారు.సాగర్ ఎడమ కాల్వ కింద లక్షల ఎకరాల్లో వరి సాగుకు రైతులు ఏర్పాటు చేసుకున్న నేపథ్యంలో ఎడమ కాలువకు నీరు విడుదల చేయాలని కోరారు.ప్రస్తుత తరుణంలో వర్షాభావ పరిస్థితులు నెలకొన్నాయని, భూగర్భజలాలు అడుగంటి పోతున్నాయని, ఆయకట్టు పరిధిలోని ఇప్పటికే కొన్ని వేల ఎకరాల్లో బోర్ల కింద నాట్లు వేశారని, మరికొన్నిచోట్ల దుక్కి దున్ని నారు పెంచి నాట్లకు సిద్ధమయ్యారన్నారు.వర్షాలు రాక భూగర్భ జలాలు అడుగంటి వేసిన నాట్లకు నీరందక నేల బీటలు వారుతుందన్నారు. రైతుల పరిస్థితిని దృష్టిలో పెట్టుకొని వెంటనే ఎడమ కాల్వకు నీటిని విడుదల చేయాలని కోరారు.ఈ కార్యక్రమంలో రైతుసంఘం నాయకులు కుంకు తిరుపతయ్య,అనెగంటి మీనయ్య, ఎడ్ల సైదులు,గుర్రంఏసు, పఠాన్‌జానీ, తదితరులు పాల్గొన్నారు.

మఠంపల్లి: సాగర్ ఎడమకాల్వకు నీరువిడుదల చేయాలని సీపీఐ(ఎం)జిల్లా కమిటీ సభ్యులు భూక్యా పాండునాయక్ అన్నారు.మండలకేంద్రంలో ఆ పార్టీ కార్యాలయంలో ఆయన విలేకర్లతో మాట్లాడారు.ఎడమ కాలువ కింద అనేకమంది రైతులు వరిపంటలు సాగుచేసుకునేందుకు సిద్ధంగా ఉన్నారన్నారు.ఇప్పటికే



నేరేడుచర్లలో...

బోర్లు, బావుల ఆధారం ఉన్నవారు నాట్లు వేసుకున్నారన్నారు.వర్షాభావం వల్ల భూగర్భ జలాలు అడుగంటి పోతున్నాయన్నారు.వెంటనే సాగర్ ఎడమ కాలువకు నీటిని విడుదల చేసి పంటలను కాపాడాలని డిమాండ్ చేశారు.ఈకార్యక్రమంలో ఆ పార్టీ మండల కార్యదర్శి మాలోత్ బాలునాయక్,సీనియర్ నాయకుడు శాఘంరెడ్డి జగన్మోహన్‌రెడ్డి, మండల కమిటీ సభ్యులు సయ్యద్ రన్‌మియా, జాల తిరుపతయ్య, ఆర్.వినోద్, చల్లా లింగయ్య పెద్దవెంకన్న, పొడిచెట్టి రాము తదితరులు పాల్గొన్నారు.



ఊరుకోక కోడి ఇంటికొక ఈకే

నవతెలంగాణ-గరిడేపల్లి

ఊరుకు ఒక కోడి ఇంటికి ఈకే అని సీపీఐ(ఎం) మండల కార్యదర్శి ఎస్‌కె.యాకుబ్ అన్నారు.మండల పరిధిలోని అబ్బిరెడ్డిగూడెం గ్రామంలో బీసీ కార్పొరేషన్ ఆందోళన చెందుతున్న గ్రామస్తుతో ఆయన మాట్లాడారు. ప్రభుత్వం వచ్చినలోన్లు అన్ని గ్రామపంచాయతీలకు పంచి గ్రామసభల ద్వారా ఎంపిక చేయాలని కోరారు.అందర్ని ఆన్లైన్లో దరఖాస్తు చేసుకోమ్మని, ఇన్‌కమ్‌సర్టిఫికెట్, కాస్ట్ సర్టిఫికెట్,బ్యాంక్ అకౌంటు, ఆధార్ కార్డు,రేషన్ కారు జీరాక్స్ ఒక్కో లబ్దిదారుడు వెయ్యి రూపాయలు ఖర్చు చేసి దరఖాస్తు చేసుకుంటే మండలంలో మొత్తం 1189 మంది దరఖాస్తు చేసుకుంటే 65 మందికి లోన్లు వచ్చాయన్నారు.ప్రభుత్వం ఇలాంటి తప్పుడు విధానాలు మానుకోవాలని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో పెండెం లక్ష్మమ్మ, టేకుమట్ల వెంకన్న, పి.వెంకటమ్మ, ఎస్.సుమలత, సతీష్, సుమలత, ప్రవళిక, శ్రీశైలం, మహేష్ పాల్గొన్నారు.

ఎమ్మెల్యే వల్లభనేని వంశీ కాన్వాయ్‌కి ప్రమాదం

• తృటిలో తప్పిన ముప్పు

నవతెలంగాణ-చివ్వెంల

గన్నవరం ఎమ్మెల్యే వల్లభనేని వంశీకి పెను ప్రమాదం తప్పింది. ఆయన కాన్వాయ్‌లోని వాహనాలు ఒకదానికి ఒకటి ఢీకొన్న సంఘటన శనివారం చివ్వెంల మండల పరిధిలోని ఖాశీంపేట స్టేజి వద్ద 65వ జాతీయ రహదారిపై చోటు చేసుకుంది. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం.. హైదరాబాద్ నుండి విజయవాడకు తన కాన్వాయ్‌తో ఎమ్మెల్యే వల్లభనేని వంశీ బయల్దేరారు.ఈ క్రమంలో చివ్వెంల మండలం ఖాశీంపేట స్టేజి వద్దకు వంశీ కాన్వాయ్‌కు మరో వాహనం అడ్డు వచ్చింది.దీంతో ఎమ్మెల్యే కాన్వాయ్‌లోని ఓ డ్రైవర్ సడన్ బ్రేక్ వేయడంతో కాన్వాయ్‌లోని స్కార్పియో వెహికల్స్ ఒకదానికి ఒకటి ఢీకొన్నాయి.అప్పటికే ఎమ్మెల్యే వంశీ కారు ముందుకు వెళ్ళింది. దీంతో అతని కారుకు ప్రమాదం జరగలేదు. కానీ అతడి కాన్వాయ్‌లోని రెండు వాహనాలు ఒకదానికి ఒకటి ఢీకొన్నాయి.ఈ ప్రమాదంలో ఎవరికి ఎలాంటి గాయాలు



కాలేదని సమాచారం.



నేరేడుచర్లలో...

ప్రగతి నివేదిక సభను విజయవంతం చేయాలి

నవతెలంగాణ-నూతనకల్

నేడు జిల్లా కేంద్రంలో జరిగే సూర్యాపేట నియోజకవర్గ ప్రగతి నివేదిక సభకు బీఆర్ఎస్ నాయకులు అభిమానులు తరలివెళ్లి విజయవంతం చేయాలని బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు మొన్న మల్లయ్య యాదవ్ శనివారం ఒక ప్రకటనలో కోరారు.

నేరేడుచర్ల : ఆదివారం సూర్యాపేట పట్టణంలో జరిగే సీఎం కేసీఆర్ బహిరంగ సభను విజయవంతం చేయాలని కోరుతూ బీఆర్ఎస్ ప్టణ అధ్యక్షురాలు చల్లా శ్రీలతరెడ్డి కోరారు.బీఆర్ఎస్ పట్టణ ప్రధాన కార్యదర్శి చిత్తలూరి సైదులు ఆధ్వర్యంలో జరిగిన బీఆర్ఎస్ ముఖ్య కార్యకర్తల సమావేశంలో ఆమె మాట్లాడారు.ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మెన్ చందమల్ల జయబాబు,మార్కెట్ కమిటీ చైర్మెన్ నాగేండ్ల శ్రీధర్, , డీసీసీబీ చైర్మన్ దొండపాటి అప్పిరెడ్డి, వైస్ ఎంపీపీ తాళ్లూరి లక్ష్మీనారాయణ, గ్రంథాలయ చైర్మన్ గుర్రం మార్కండేయ , రైతు సమన్వయ సమితి అధ్యక్షులు కొణతం సత్యనారాయణ రెడ్డి,4వ వార్డు కౌన్సిలర్ ఎస్ కే భాష,మాజీ సర్పంచ్ ఆకారపు వెంకటేశ్వర్లు, సీనియర్ నాయకులు కొనతం ఆదిరెడ్డి, కుంకు శ్రీనివాసరావు, ఇంజమూరి రాములు, బుడిగ చంద్రయ్య, కరిముల, ,పోగబత్తిని రాజేష్, ఇంజమూరి రాజేష్, ఇంజమూరు సైదులు,వల్లం కొండ హరిబాబు, కట్ట వెంకటరెడ్డి, సులువ యాదగిరి, ,చిట్యాల శీను, తదితర నాయకులు పాల్గొన్నారు.

సీపీఐ(ఎం) నుంచి వెంకయ్య సస్పెండ్



నవతెలంగాణ-మునగాల

నర్సింహులగూడెం మాజీ సర్పంచ్, సీపీఐ(ఎం) మండల కమిటీ సభ్యులు నందిపాటి వెంకయ్యను పార్టీ నుండి సస్పెండ్ చేస్తున్నట్లుగా ఆ పార్టీ మండల కార్యదర్శి చందా చంద్రయ్య తెలిపారు.శనివారం మండలకేంద్రంలోపార్టీ అమరవీరుల స్మారక భవనంలో ఆయన విలేకర్లతో మాట్లాడారు.నందిపాటి వెంకయ్య గతంలో సీపీఐ(ఎం) నుంచి సర్పంచ్‌గా ఎన్నికయ్యాడన్నారు.పార్టీలో ఆయన వివిధ హోదాలు పొందారని చెప్పారు.మండల కమిటీ సభ్యుని గా కొనసాగుతూనే కొంత కాలంగా పార్టీకి దూరంగా వుంటూ పార్టీ వ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడుతున్నారని తెలిపారు. గ్రామంలో పార్టీని బలహీనపరిచే విధంగా యత్నిస్తున్నాడని విమర్శించారు.తన సొంత ప్రయోజనాల కోసం అధికార పార్టీ ఇచ్చే తాయిలాలకు, దళితబంధుకు ఆశపడి పార్టీకి నమ్మకద్రోహం చేశారని ఆ గ్రహం వ్యక్తం చేశారు.అవకాశవాదరాజకీయాలకు పాల్పడే వారిని ప్రజలు సహించరన్నారు.ఈ కార్యక్రమంలో పార్టీ మండల కార్యదర్శి వర్గ సభ్యులు బచ్చలకూర స్వరాజ్యం,మాజీ ఎంపీటీసీ జూలకంటి విజయలక్ష్మీ, డీవైఎఫ్ఐ జిల్లా కమిటీ సభ్యులు గడ్డం వినోద్, బత్తి ని తరుణ్, పాలబిందెల నవీన్, నరేష్, వెంకటేష్, పాల్గొన్నారు.



సీఎం సభకు ప్రతిగ్రామం నుండి తరలాలి

• ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య

నవతెలంగాణ-పెన్‌పహాడ్

నేడు జరగనున్న సీఎం కేసీఆర్ సభకు మండలంలోని ప్రతి నుండి భారీగా తరలి విజయవంతం చేయాలని నకిరేకల్ ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య పిలుపునిచ్చారు.మండలంలోని జానారెడ్డినగర్, సింగారెడ్డిపాలెం గ్రామాల మండల ప్రధాన కార్యదర్శి వెన్న సీతారాంరెడ్డి అధ్యక్షతన శనివారం జరిగిన ముఖ్య కార్యకర్తల సమావేశంలో ఆయన మాట్లాడారు.ఈ కార్యక్రమంలో సర్పంచ్ షేక్ షరీపుద్దీన్, పేర్ల లింగయ్య ,పేర్ల శ్రీధర్, రౌతులింగారావు, చెరువు సత్యనారాయణ, పేర్ల సోమయ్య, మున్న సుధీర్, ఒగ్గు కిరణ్, కొండేటి సతీష్, ఆదిమల్ల సందీప్ , ఖమ్మంపాటి శ్రీను, పాల్వాయి వెంకన్న, కొండ ప్రమోద్, తదితరులు పాల్గొన్నారు.

యాదవ యుద్ధభేరి సభను జయప్రదం చేయండి

నవతెలంగాణ-పెన్‌పహాడ్

ఈ నెల 25న హైదరాబాదులో జరిగే యాదవ యుద్దబేరి సభకు అధిక సంఖ్యలో హాజరై విజయవంతం చేయాలని యాదవ విద్యావంతుల వేదిక జిల్లా గౌరవ సలహాదారులు ఆవుల అంజయ్య యాదవ్ పిలుపునిచ్చారు. మండలం పరిధిలోని మాచారం గ్రామంలో యాదవ విద్యావంతుల వేదిక ఆధ్వర్యంలో శనివారం బొబ్బయ్య యాదవ్‌తో కలిసి సభకు సంబంధించిన పోస్టర్‌ను ఆవిష్కరించారు.ఈ కార్యక్రమంలో కొరివి సతీష్, బోల్లక సైదులు, వెంకటరమేష్, గురునాథం, సైదులు, నాగరాజు, చౌడయ్య, సందీప్ తదితరులు పాల్గొన్నారు.



విద్యార్థులకు స్కాలర్‌షిప్‌లు విడుదల చేయండి

నవతెలంగాణ-సూర్యాపేట

విద్యార్థుల జీవితాలతో తెలంగాణ ప్రభుత్వం చెలగాటమాడుతుందని,విద్యార్థులకు ఇవ్వాల్సిన స్కాలర్‌షిప్‌లు,ఫీజురీయింబర్స్‌మెంట్ ఇప్పటివరకు ఇవ్వకపోవడంతో విద్యార్థులు తీవ్ర ఇబ్బందులు గురవుతున్నారని ఎస్ఎఫ్ఐ రాష్ట్ర ఉపాధ్యక్షుడు ధనియాకుల శ్రీకాంత్‌వర్మ ఆవేదన వ్యక్తం చేశారు.శనివారం జిల్లాకేంద్రంలో నిర్వహించిన ముఖ్య కార్యకర్తల సమావేశంలో ఆయన మాట్లాడారు.ప్రగతి నివేదన పేరుతో సభలు జరుపుతున్న కేసీఆర్ విద్యార్థుల సమస్యల పట్ల స్పందించాలన్నారు.విద్యారంగంపై రాష్ట్ర ప్రభుత్వం చిన్నచూపు చూస్తుందని, విద్యార్థులను చదువుకు దూరం చేసే కుట్ర క్రమేపి జరుగుతుందని విమర్శించారు.ప్రజా ఆకర్షణ పథకాలకు రూ.వేలాది కోట్లు ఖర్చు పెడుతున్నప్రభుత్వం విద్యార్థుల చదువులకు భరోసా ఎందుకు ఇవ్వడం లేదని ప్రశ్నించారు.నేడు కలెక్టర్ కార్యాలయాన్ని ప్రారంభించడానికి వస్తున్న సీఎం కేసీఆర్ జిల్లాలో నెలకొన్న విద్యార్థుల సమస్యలపై స్పందించాలన్నారు. ఈ సమావేశంలో ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్షులు బానోత్ వినోద్‌కుమార్, తాళ్ల వినయ్, మధు,క్రాంతికుమార్,కార్తీక్,లెనిన్,రవి తదితరులు పాల్గొన్నారు.

బీఆర్ఎస్‌లో చేరిక

నవతెలంగాణ-నాగారం

అభివృద్ధికి ఆకర్షితులై వివిధ పార్టీల నుండి నియోజకవర్గ శాసనసభ్యులు గాదరి కిషోర్‌కుమార్ సమక్షంలో ఫణిగిరి గ్రామం నుండి పలువురు బీఆర్ఎస్‌లో చేరారు.ఎమ్మెల్యే వారికి కండువాలు కప్పి ఆహ్వానించారు.ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ మండలఅధ్యక్షులు కల్లెట్లపల్లి ఉప్పలయ్య, జిల్లా నాయకులు ఎర్రయాదగిరి,ముదిరెడ్డి శేఖర్‌రెడ్డి, నాతి మహేష్, గట్టు వెంకటనారాయణ, ఎంపీటీసీ జంపాల శోభరాజు,లాజర్, సంపతి నరసయ్య తదితరులు పాల్గొన్నారు.

ఆకుపాములలో వ్యవసాయ మేళా

నవతెలంగాణ-మునగాల

మండలపరధిలోని ఆకుపాములలో శనివారం అగ్రినెస్ట్ సంస్థ వారి ఆధ్వర్యంలో వ్యవసాయ మేళా నిర్వహించారు.ఈ సందర్భంగా సూర్యాపేట, ఖమ్మం జిల్లాలకు చెందిన పలు పాఠశాలల విద్యార్థులు వ్యవసాయ రంగం పై నిర్వహించిన పలు ప్రదర్శనలు ఎంతగానో ఆకట్టుకున్నాయి. వ్యవసాయ పద్ధ తులు.సాగులో మెళకువలు. వ్యవసాయ యాంత్రీకరణ, సేంద్రియ వ్యవసాయంపై ప్రదర్శనలు నిర్వహించారు.ఈ సందర్భంగా హైదరాబాద్ కు చెందిన అగ్రిఫుర్ ఫౌండర్ సౌమిని ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడారు.గ్రామీణ ప్రాంతాలలో వ్యవసాయ రంగంలో నూతన ఆవిష్కరణలు వెలుగులోకి తీసుకురావడం కోసం ఇలాంటి కార్యక్రమాలతోనే సాధ్యమవుతుందన్నారు.



వ్యవసాయ ప్రదర్శనలు ఇచ్చిన విజేతలకు బహుమతులు ప్రదానం చేశారు. ఈ కార్యక్రమంలో అగ్రినెస్ట్ ఫౌండర్ తన్నీరు సురేష్, డైరెక్టర్ తన్నీరు కీర్తి, రాంరెడ్డి, కోటేశ్వర్‌రావు, గోపి, ఖమ్మం, సూర్యాపేట జిల్లాలకు చెందిన పలు పాఠశాలల విద్యార్థులు, రైతులు పాల్గొన్నారు.



గంజి రాములుకు నివాళులు


నవతెలంగాణ-హుజూర్‌నగర్

కాంగ్రెస్ సీనియర్ నాయకులు లక్ష్మీనర్సింహాగార్డెన్ ఫంక్షన్‌హాల్ చైర్మెన్ గంజి రాములు ఇటీవల మరణించారు.శనివారం ఆయన దశదినకర్మ సందర్భంగా పలువురుకాంగ్రెస్ నాయకులు పాల్గొని ఆయన చిత్రపటానికి పూలమాలలేసి నివాళులర్పించారు.మృతుడు కాంగ్రెస్‌పార్టీకి ఆయన చేసిన సేవలు కొనియాడారు.ఆయన మృతి పార్టీకి తీరని లోటన్నారు.ఈ సమావేశంలో కాంగ్రెస్ మాజీ మార్కెట్ కమిటీ చైర్మెన్, ఐఎన్‌టీయూసీ రాష్ట్ర కార్యదర్శి ఎరగాని నాగన్నగౌడ్, పట్టణ కార్యదర్శి తన్నీరు మల్లికార్జున్, మాజీ సర్పంచ్ గొట్టె వెంకటరామయ్య, కుక్కడపు మహేష్,పాశం రామరాజు తదితరులు పాల్గొన్నారు.

'భువనగిరి నియోజకవర్గ ఇన్‌చార్జిగా ఎవరిని నియమించలేదు'

నవతెలంగాణ -భువనగిరిరూరల్

భువనగిరి నియోజకవర్గంలో కాంగ్రెస్ పార్టీ ఇన్‌చార్జిగా అధిష్టానం ఎవరిని నియమించలేదని ఆ పార్టీ మండల కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి ఎడ్ల శ్రీనివాస్, మండల ఉపాధ్యక్షులు చుక్క స్వామి మాజీ కోఆపరేషన్ సభ్యులు అబిద్ అలీ అన్నారు. శనివారం పట్టణంలో కాంగ్రెస్ ముఖ్య కార్యకర్తల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ ఎవరికి టికెట్ ఇచ్చినా కార్యకర్తలు గెలుపు కోసం కృషి చేస్తారని తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామ శాఖ అధ్యక్షులు చిన్నమ్ శ్రీనివాస్, పిట్టల వెంకటేష్, మండల కార్యదర్శి రసూల్, ఇషాక్, అఫ్రోజ్, రాజు, రమేష్, వెంకటేష్, శ్రీనివాస్ పాల్గొన్నారు.



గిరిజన మహిళపై థర్డ్ డిగ్రీ ప్రయోగించిన పోలీసులపై కఠిన చర్యలు తీసుకోవాలి

నవతెలంగాణ -భువనగిరిరూరల్

స్వాతంత్ర్య దినోత్సవం నాడు ఎల్బీనగర్ చౌరస్తాలో నిలబడి ఉన్న గిరిజన మహిళ వడిత్యా లక్ష్మిని పోలీసులు ఎల్బీనగర్ పోలీస్ స్టేషన్ కు తరలించి రాత్రంతా చిత్రహింసలు పెట్టి థర్డ్ డిగ్రీ ప్రయోగించి హింసించడాన్ని కుల వివక్ష వ్యతిరేక పోరాట సంఘం (కేవీపీఎస్)తీవ్రంగా ఖండిస్తుందని తక్షణమే ఆ పోలీసులపై కఠిన చర్యలు తీసుకోవాలని కెవిపిఎస్ జిల్లా అధ్యక్ష కార్యదర్శులు అన్నంపట్ల కృష్ణ,సందెల రాజేష్ రాష్ట్ర పోలీసు ఉన్నతాధికారులను డిమాండ్ చేశారు. శనివారం వారు ఈ మేరకు ఒక ప్రకటన విడుదల చేశారు. గిరిజన మహిళపై విచక్షణ రహితంగా థర్డ్ డిగ్రీ ప్రయోగించి దాడి చేయడం అమానుషమన్నారు. బాధితురాలికి నష్ట పరిహారంగా ఎక్స్ గ్రేషియా 50 లక్షలు రూపాయలు చెల్లించాలని డిమాండ్ చేశారు డబల్ బెడ్ రూమ్ ఇల్లు ఇవ్వాలన్నారు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.

ప్రతి ఒక్కరూ ఓటు వేయడం బాధ్యత

- కలెక్టర్ టి.వినయ్ కృష్ణారెడ్డి



నవతెలంగాణ -భువనగిరి

ప్రతి ఒక్కరూ ఓటు వేయడం బాధ్యతగా నిర్ణయించుకోవాలని కలెక్టర్ టి.వినయ్ కృష్ణారెడ్డి కోరారు. శనివారం భారత ఎన్నికల సంఘం ఆదేశాల మేరకు భువనగిరి అసెంబ్లీ నియోజకవర్గం సంబంధించి స్వీప్ ప్రచార కార్యక్రమాల్లో భాగంగా భువనగిరి ప్రభుత్వ జూనియర్ కళాశాల నుండి నిర్వహించిన 5 కె రన్ కార్యక్రమాన్ని జిల్లా కలెక్టరు జెండా ఊపి ప్రారంభించారు. ప్రజలు, యువజన సంఘాలు, స్వచ్ఛంద సంస్థలు, వివిధ కళాశాలల విద్యార్థులు, అన్ని శాఖల అధికారులు, ఉద్యోగులు, సిబ్బంది 5కె రన్‌లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఓటు విలువ, ఓటరు నమోదు, ఓటు హక్కు వినియోగంపై వివరిస్తూ ప్రజాస్వామ్య వ్యవస్థకు ఓటు కీలకమన్నారు. వచ్చే అక్టోబరు ఒకటి నాటికి 18 ఏండ్లు నిండే ప్రతి ఒక్కరూ ఓటరుగా నమోదు కావాలనికోరారు. కళాశాలల యాజమాన్యాలు 18 ఏండ్లు నిండిన విద్యార్థులకు ఓటు హక్కు కల్పించేలా చర్యలు తీసుకోవాలని తెలిపారు. రాబోయే ఎన్నికలను దృష్టిలో ఉంచుకొని ఓటరు చైతన్యంపై ప్రతి వారం ఒక కొత్త ప్రచార కార్యక్రమం చేపడుతున్నట్లు తెలిపారు. పోలింగ్ రోజున ఖచ్చితంగా వంద శాతం ఓటు నమోదు కావడమే లక్ష్యంగా కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్టు తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా రెవెన్యూ అడిషనల్ కలెక్టర్ భాస్కరరావు, భువనగిరి రెవెన్యూ డివిజనల్ అధికారి అమరేందర్, జిల్లా రెవిన్యూ అధికారి పద్మజారాణి, జెడ్పీ సీఈఓ సిహెచ్.కృష్ణారెడ్డి, జిల్లా ముఖ్య ప్రణాళిక అధికారి భూక్యా మాన్యా నాయక్, జిల్లా వెనుకబడిన తరగతుల సంక్షేమ అధికారి యాదయ్య ఎస్సి కార్పోరేషన్ ఇడి శ్యాంసుందర్, జిల్లా యువజన అధికారి ధనుంజయ్, భువనగిరి మున్సిపల్ కమిషనర్ నాగిరెడ్డి, సివిల్ సప్లయ్ డీఎం గోపీకృష్ణ, జిల్లా ట్రెజరీ అధికారి సురేశ్, జిల్లా పౌర సరఫరాల అధికారి శ్రీనివాసరెడ్డి, కలెక్టరేట్ ఎన్నికల విభాగం సూపరింటెండెంట్ నాగేశ్వరాచారి, జిల్లాకు చెందిన ఎవరెస్ట్ విజేత పడమటి అన్వితారెడ్డి, అధికారులు, ప్రజలు, క్రీడాకారులు, యువజన సంఘాల సభ్యులు, పలు కళాశాలల విద్యార్థులు,తదితరులు పాల్గొన్నారు.

ప్రజల్లో చైతన్యం తీసుకువచ్చేందుకే 5కెరన్ : డీఆర్‌డీఓ నాగిరెడ్డి



ఆలేరుటౌన్ : రానున్న ఎన్నికలను దృష్టిలో పెట్టుకొని, తమ ఓటు హక్కుపై ప్రజల్లో చైతన్యం తీసుకువచ్చేందుకే 5కెరన్ కార్యక్రమం నిర్వహించినట్టు డీఆర్‌డీఓ నాగిరెడ్డి అన్నారు. ఆలేరు నియోజకవర్గ కేంద్రంలో శనివారం ఉదయం 5 కెరన్ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి పౌరుడు పారదర్శకంగా ఓటు హక్కు వినియోగించుకోవాలని పిలుపునిచ్చారు. పోలీసు శాఖ, తహసిల్దార్లు, పురపాలక కమిషనర్లు, ఎంపీడీవోలు, ఎంఈఓలు, ఇంటర్మీడియట్ ఎడ్యుకేషన్, ఐసీడీఎస్, ఆరోగ్యశాఖ, వీఎల్‌వోలు, అంగన్వాడి టీచర్లు, పంచాయతీ కార్యదర్శులు, యువజన సంఘాలు, పీఈటీలు,దాదాపు 1200 మంది హాజరై 5కె రన్ విజయవంతం చేశారన్నారు. ఏసీపీ శివరాంరెడ్డి మాట్లాడుతూ ప్రజల్లో ఓటు హక్కు ఓటు నమోదు పై చైతన్యం తీసుకువచ్చేందుకు 5కెరన్ నిర్వహించినట్టు తెలిపారు. ఈ కార్యక్రమంలో సీఐ సురేందర్ రెడ్డి , ఎంపీడీవో, జ్ఞాన ప్రకాష్ రావు ,ఎంఇవో సలీం, ఎస్సై సత్యనారాయణ, కబడ్డీ అసోసియేషన్ జిల్లా సెక్రెటరీ పూల నాగయ్య, సోషల్ వెల్ఫేర్ ప్రిన్సిపల్ సునీత, పీఈటీ సంతుల మధుసూదన్, ఆలేరు ప్రభుత్వ ఆసుపత్రి వైద్యాధికారి నిఖిల, తదితరులు పాల్గొన్నారు .

ప్రజలకనుగుణంగా ప్రభుత్వ పథకాలు

రాష్ట్ర ప్రభుత్వ విప్ గొంగిడి సునీత

క్యాంపు కార్యాలయంలో వివిధ పార్టీల నుండి బిఆర్ఎస్ లో చేరికలు

నవతెలంగాణ- ఆలేరుటౌన్

రాష్ట్ర ప్రజలకనుగుణంగా ప్రభుత్వ పథకాలు ముఖ్యమంత్రి కేసీఆర్ రూపొందించారని ఆలేరు ఎమ్మెల్యే, రాష్ట్ర ప్రభుత్వ విప్ గొంగిడి సునీత మహేందర్ రెడ్డి అన్నారు. ఆలేరు పట్టణంలో శనివారం ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం ఆవరణలో, రాజాపేట మండలం పాముకుంట గ్రామ ఎంపీటీసీ ఎడ్ల నరేష్ రెడ్డి ఆధ్వర్యంలో వివిధ పార్టీ లకు చెందిన వంద మంది పైగా యువకులు ప్రభుత్వ విప్ గొంగిడి సునీత మహేందర్ రెడ్డి సమక్షంలో బీఆర్ఎస్ పార్టీలో చేరారు.వార్డుసభ్యులు, వెంకటాపురం ప్రకాష్ , జంగా అంబేద్కర్, శేఖర్ ,రమేష్ నరేష్, సిద్ధులు,అంబేద్కర్, దనయ్య కుమార్ , నరేష్ ,ఏసు, దివాకర్‌తో పాటుడాక్టర్ బిఆర్ అంబేద్కర్ యువజన యూత్ సభ్యులకి పెద్ద ఎత్తున గులాబి కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ పథకాల ఏర్పాటుతో ప్రజలందరూ ముఖ్యమంత్రి కేసీఆర్ వైపే ఉన్నారన్నారు. రాష్ట్ర ప్రభుత్వం భూగర్భ జలాలు పెంపొందించేందుకు హరితహారం , కాళేశ్వరం, ఇతర ప్రాజెక్టుల నిర్మాణంతో మిషన్ కాకతీయ, మిషన్ భగీరథ విజవంతమైందన్నారు. ఈ కార్యక్రమంలో ఆలేరు వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మెన్ మోత్కుపల్లి జ్యోతి ప్రవీణ్, ఎన్.రాజిరెడ్డి, బాలమణి, యాదగిరి, నరేష్ రెడ్డి , వీరస్వామి , సంతోష్ , నరసింహులు , పవన్ ,రాజు, బిక్షపతి , సిద్ధులు తదితరులు పాల్గొన్నారు.

లైసెన్స్ ల పంపిణీ

మహేంద్ర యువసేన ఆధ్వర్యంలో నిర్వహించిన ఉచిత డ్రైవింగ్ లైసెన్స్అప్లయ్‌చేసుకున్న దరఖాస్తుదారులకు శనివారం ఆలేరు పట్టణంలో ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే గొంగిడి సునీత మహేందర్ రెడ్డి చేతులమీదుగా



2,450 మందికి లర్నింగ్ కాపీ లను అందజేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ మహేంద్ర యువసేన ద్వారా ,నియోజకవర్గంలో దరఖాస్తు చేసుకున్నవారందరికీ లైసెన్సలను అందజేయడం జరుగుతుందని తెలిపారు. జిల్లా ఆర్టిఏ సభ్యులు పంతం కృష్ణ ఆధ్వర్యంలో నిర్వహించిన, ఈ కార్యక్రమంలో పుర పాలక సంఘం చైర్మన్ వస్పరి శంకరయ్య, బీఆర్ఎస్ పట్టణ అధ్యక్షులు పుట్ట మల్లేశం, వార్డు కౌన్సిలర్ లు బేతి రాములు, ఆర్ నరసింహులు, మార్కెట్ డైరెక్టర్ పత్తి వెంకటేష్, జుకంటి వెంకటేష్, చింటు పాల్గొన్నారు.

బహదూర్ పేట గ్రామపంచాయతీ చేయాలని వినతి

మున్సిపాలిటీలో విలీనం చేసిన బహుదూర్ పేటను యథావిధిగా గ్రామపంచాయతీ గా మార్చాలని కోరుతూ బహదూర్ పేట అఖిలపక్షం ఆధ్వర్యంలో శనివారం ఆలేరు ఎమ్మెల్యే , క్యాంపు కార్యాలయం ముందు పెద్ద ఎత్తున మహిళలతో నిరసన చేపట్టారు. అనంతరం ఎమ్మెల్యే ప్రభుత్వ విప్ గొంగిడి సునీత మహేందర్ ఎమ్మెల్యే ప్రభుత్వ విప్ గొంగిడి సునీత మహేందర్ రెడ్డికి వినతి పత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో వట్టిపల్లి సిద్దిరాజు, దొంతుల సరేష్, పర్శి నరేష్, వట్టిపల్లి వినయ్,కామంపల్లి శ్రీరాములు, సంగి రంజిత్, తదితరులు పాల్గొన్నారు.

మున్సిపల్ సమస్యలను పరిష్కరించాలని వినతి

నవతెలంగాణ-చౌటుప్పల్

చౌటుప్పల్ మున్సిపాలిటీ పరిధిలో నెలకొన్న సమస్యలను పరిష్కరించాలని డిమాండ్‌చేస్తూ సీపీఐ(ఎం) మున్సిపల్‌కమిటీ ఆధ్వర్యంలో శనివారం మున్సిపల్ కార్యాలయంలో చైర్మెన్ వెన్‌రెడ్డి రాజుకు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆ పార్టీ మున్సిపల్ కార్యదర్శి బండారు నర్సింహా మాట్లాడారు. పట్టణకేంద్రంలోని గాంధీపార్కు, నాగులకుంటను సుందరీకరణ చేయాలన్నారు. మినీ ఇండోర్ స్టేడియాన్ని పూర్తి చేయాలన్నారు. అన్యాక్రాంతమవుతునన్న అంగడి స్థలాన్ని కాపాడి సంతను అభివృద్ధిలోకి తీసుకురావాలన్నారు. పట్టణకేంద్రంలో డిగ్రీ కళాశాలను ఏర్పాటుచేయాలన్నారు. మున్సిపల్ పరిధిలోని 20 వార్డుల్లో సీసీ రోడ్లు, డ్రయినేజీ నిర్మాణాలు పూర్తిచేయాలని డిమాండ్‌చేశారు. ఈ కార్యక్రమంలో ఆ పార్టీ జిల్లా కమిటీ సభ్యులు ఎమ్‌డి.పాషా, మున్సిపల్ వైస్‌చైర్మెన్ బత్తుల శ్రీశైలం, సీపీఐ(ఎం) మున్సిపల్



ఫ్లోర్‌లీడర్ గోపగోని లక్ష్మణ్, నాయకులు ఆకుల ధర్మయ్య, ఎర్ర ఊషయ్య, భావండ్లపల్లి స్వామి, తొర్పునూరి మల్లేశం, బొమ్మకంటి కృష్ణ, సాతిరి మనోజ్‌కుమార్, దాసరి ప్రకాశ్, ఏనుగుల యాదయ్య పాల్గొన్నారు.

చేనేత కార్మిక సంఘం నాయకుడు సత్తయ్య మృతి

నవతెలంగాణ- సంస్థాన్ నారాయణపురం

మండలంలోని పుట్టపాక గ్రామానికి చెందిన చేనేత కార్మిక సంఘం జిల్లా నాయకులు చిట్టిపాలు సత్తయ్య (70) అనారోగ్యంతో మృతి చెందారు.శనివారం పుట్టపాక గ్రామంలో నిర్వహించిన సత్తయ్య అంత్యక్రియల్లో సీపీఐ(ఎం)జిల్లా కార్యదర్శి ఎండి.జహంగీర్ పాల్గొన్నారు. సత్తయ్య భౌతికకాయంపై పూలమాలలు వేసి నివాళులర్పించారు. సత్తయ్య అకాల మృతి కార్మిక ఉద్యమానికి తీరని లోటన్నారు. సంతాపం ప్రకటించి కుటుంబానికి సానుభూతి తెలిపారు.చిట్టిపాలు సత్తయ్య చివరి వరకు ఆదర్శ కమ్యూనిస్టుగా జీవించారన్నారు.ఆయన ఆశయాలను కార్యకర్తలు ముందుకు తీసుకుపోవాలన్నారు.పార్టీ చీలిక సమయంలో నమ్మిన సిద్ధాంత కోసం పని చేశారన్నారు.ఎన్ని నిర్బంధాలు ఎదురైన ఎర్రజెండా వీడలేదన్నారు.పుట్టపాకలో మంగళగిరి కాలనీ ఏర్పాటు లో ముఖ్య పాత్ర పోషించారన్నారు.సత్తయ్య



ఆశయాలను పార్టీ ఎప్పటికీ మరువదన్నారు.అంత్యక్రియల్లో సీపీఐ(ఎం) మండల కార్యదర్శి దోడ యాదిరెడ్డి, సీనియర్ నాయకులు దంతగోని పెద్దులు, పిట్ట రాములు,అయితరాజు గాలయ్య, ఎంపీటీసీ సభ్యురాలు మర్రి వసంత, బోయిన మల్లేష్,ముంత కృష్ణ,వర్గాల చంద్రశేఖర్,చిట్టిపోలు నాగరాజు,వంకర్ల యాదయ్య,పిట్ట గాలయ్య,మర్రి మనోహర్ రెడ్డి, పలువురు పిఎన్ఎం కళాకారులు ఆటపాటాలతో అంత్యక్రియలు నిర్వహించారు.

మధుసూదన్ రెడ్డికి సన్మానం

నవతెలంగాణ- భువనగిరిరూరల్

మండలంలోని చందుపట్ల గ్రామానికి చెందిన చందుపట్ల మాజీ పీఏసీహెచ్ చైర్మెన్ బల్లురి మధుసూదన్ రెడ్డి విదేశాలకు వెళ్లి తిరిగి వచ్చిన సందర్భంగా టీఆర్ఎస్, రైతు సంఘం నాయకులు మర్యాదపూర్వకంగా కలిసి సన్మానించారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ చిన్నం పాండు, ఎంపీటీసీ బొక్క కొండల్ రెడ్డి, మాజీ ఎంపీటీసీ మాయ బాల నరసింహ, జముల హేమలత రమేష్, నాయకులు చిన్నం బీరప్ప, కంకల కిష్టయ్య పాల్గొన్నారు.



కల్యాణలక్ష్మి పేదలకు వరం

నవతెలంగాణ -యాదగిరిగుట్టరూరల్

కల్యాణ లక్ష్మి పథకం నిరుపేద కుటుంబాలకు వరంలాంటిదని, సీఎం కేసీఆర్ వారికి పెద్ద అన్న, మేనమామగా నిలిచారని సర్పంచ్ కర్రె వెంకటయ్యఅన్నారు. మండలంలోని మల్లాపురంలో శనివారం సర్పంచ్ కల్యాణ లక్ష్మి చెక్కులను లబ్ధిదారులు కర్రె స్వరూప స్వామి, నక్క పుష్ప జహంగీర్, దూదేకుల మున్ని జమాల్, పసుపునుటి ఇందిరా ప్రభాకర్, గుజ్జ శ్రీలత ఎల్లయ్య, గడసంతల రాములమ్మ సత్యనారాయణ, చిక్కుడు మంగమ్మ కిష్టయ్య, కళ్లెం పద్మ వెంకటేష్ పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో వార్డు సభ్యులు జిల్లా బాలరాజు, గ్రామ పెద్దలు గడసంతల శ్రీశైలం, పూర్మ బాలయ్య, కర్రె చంద్రశేఖర్, పుచ్చుల నర్సింహులు, బరిగే బాలకృష్ణ, పూర్మా సంపత్ తదితరులు పాల్గొన్నారు.

సీఎం కేసీఆర్ బహిరంగసభను జయప్రదం చేయండి

- మున్సిపల్ చైర్మెన్ వెన్‌రెడ్డి రాజు

నవతెలంగాణ-చౌటుప్పల్

తెలంగాణ జాతిపిత సీఎం కేసీఆర్ నేడు సూర్యాపేట పట్టణంలో నిర్వహించనున్న బహిరంగసభను విజయవంతం చేయాలని తెలంగాణ



మున్సిపల్ ఛాంబర్ చైర్మెన్ వెన్‌రెడ్డి రాజు కోరారు. శనివారం మున్సిపల్ కార్యాలయంలో ఆయన విలేకర్ల సమావేశంలో మాట్లాడారు. తెలంగాణ జాతిపిత భారత్ గర్వించే ఉద్యమ నాయకుడు కేసీఆర్ అన్నారు. రైతుల సంక్షేమం కోసం ఎంతో సాయం చేసిన గొప్ప వ్యక్తి కేసీఆర్ అన్నారు. అన్ని వర్గాల ప్రజల అభివృద్ధి కోసం ఎంతో కృషిచేస్తున్నారని పేర్కొన్నారు. ఉమ్మడి నల్లగొండ జిల్లాలోని 12 నియోజకవర్గాల నుండి ప్రజలు వేలాదిగా తరలివచ్చి బహిరంగసభను విజయవంతం చేయాలని కోరారు. ఈ సమావేశంలో కౌన్సిలర్లు ఎమ్‌డి.బాబాషరీఫ్, కోరగోని లింగస్వామి, బండమీది మల్లేశం, ఆలె నాగరాజు, నాయకులు బొడిగె బాలకృష్ణగౌడ్, బత్తుల స్వామిగౌడ్ పాల్గొన్నారు.

దుకాణాదారులు జాగ్రత్తలు తీసుకోవాలి

నవతెలంగాణ -ఆలేరుటౌన్

ఆలేరు పట్టణంలో , మండలంలోని వివిధ గ్రామాలలో దొంగతనాల నివారణ కోసం తప్పనిసరిగా జాగ్రత్తలు తీసుకోవాలని ఎస్సై, జి.వెంకట శ్రీనివాసులు తెలిపారు. శనివారం పట్టణంలో షాపులు తిరిగి దుకాణాదారులకు అవగాహన కల్పించారు. సీసీ కెమెరాలు ప్రతి షాపుముందు పెట్టుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో నాగరాజు, రాజు, నరేష్, రమేష్ , వెంకటేష్, దుకాణ , సముదాయాల ప్రొప్రైటర్లు పాల్గొన్నారు.

హౌసింగ్ బోర్డ్ అండర్ గ్రౌండ్ డ్రెయినేజీ కోసం దశలవారీగా ఉద్యమం

నవతెలంగాణ- భువనగిరిరూరల్

హౌసింగ్ బోర్డ్ లోని అండర్ గ్రౌండ్ డ్రెయినేజీ నిర్మించాలని దశలవారీగా ఉద్యమం ప్రారంభించామని కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మున్సిపల్ ఫ్లోర్ లీడర్ పోతున్న ప్రమోద్ కుమార్ అన్నారు. శనివారం స్థానికంగా నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడారు. 40 ఏండ్ల క్రితం ఏర్పడినటువంటి హౌసింగ్ బోర్డ్ కాలనీ అప్పటి జనసాంద్రత కనుగుణంగా నిర్మించారన్నారు. ప్రస్తుతం జనాభా నాలుగు రెట్లు పెరగడంతో చాలా ఇబ్బందులకు ప్రజలు గురవుతున్నారని తెలిపారు. నిర్మాణం కోసం మంజూరైన కోటి 90 లక్షల రూపాయల నిధుల పనులను ప్రారంభించాలని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో కాలనీ విశ్రాంత ఉద్యోగస్తులు మాటూరి బాలేశ్వర్, జిట్టా యాదిరెడ్డి, సైదులు రెడ్డి, జనార్దన్ రెడ్డి, వెంకటేష్ భూపాల్ రెడ్డి, అమానత్, పాలడుగు శేఖర్, చెన్న శ్రీనివాస్, బింగి నరేష్ పాల్గొన్నారు.

సూర్యాపేట సీఎం సభకు జిల్లా నుంచి భారీగా తరలిరావాలి

- బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు కుంభం అనిల్‌కుమార్‌రెడ్డి

నవతెలంగాణ -భువనగిరి రూరల్

సూర్యాపేటలో నేడు నిర్వహించనున్న ముఖ్యమంత్రి కేసీఆర్ సభకు యాదాద్రి భువనగిరి జిల్లా నుండి పెద్ద సంఖ్యలో సూర్యాపేటకు తరలిరావాలని బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు కుంభం అనిల్ కుమార్ రెడ్డి పార్టీ శ్రేణులకు పిలుపునిచ్చారు. శనివారం రహదారి బంగ్లా లో విలేకరుల సమావేశం నిర్వహించి, మాట్లాడారు. తాను కాంగ్రెస్ పార్టీని వీడటానికి కారణం అక్కడ ఇంటిపోరు ఎక్కువ ఉన్నదని తెలిపారు. తెలంగాణ కు దర్శనీకుడుగా కేసీఆర్ పాలన ఉన్నదని, కేసీఆర్ సంక్షేమ పథకాల వల్లనే చేరినట్లు తెలిపారు. కోమటిరెడ్డి వెంకటరెడ్డి కాంగ్రెస్ మీటింగ్ లో అనుచిత వ్యాఖ్యలు చేయడం సరికాదన్నారు. అన్నారు. రియలెస్టేట్ వ్యాపారులను వెళ్లగొడతామనడం సిగ్గుచేటు అన్నారు. దళిత,బీసీ నేతలను రాజకీయంగా తొక్కేస్తూ నీతులు వల్లిస్తున్నారని, ఆయన సొంత ఊర్లో సర్పంచ్ గెలిపించుకోలేనోడు కోమటిరెడ్డి వెంకటరెడ్డి అని అన్నారు. పిచ్చి పిచ్చి మాటలు మాట్లాడితే బాగుండదంటూ హెచ్చరించారు. సీఎం కేసీఆర్ భువనగిరి ఎంపీ అభ్యర్థిగా అవకాశం కల్పిస్తామని హామీ ఇచ్చినట్లు తెలిపారు.



ఈ కార్యక్రమంలో వలిగొండ ఎంపీపీ నూతి రమేష్ రాజు, భువనగిరి మున్సిపల్ వైస్ చైర్మెన్ చింతల కిష్టయ్య, మార్కెట్ కమిటీ చైర్మెన్ ఎడ్ల రాజేందర్ రెడ్డి, సింగిల్ విండో చైర్మెన్ పరమేశ్వర్ రెడ్డి, నాయకులు గోమారి సుధాకర్ రెడ్డి, ఎల్లంల జంగయ్య యాదవ్, బి స్వామ్లు సత్యనారాయణ, దొనకొండ వనిత పాల్గొన్నారు.

ఉపకార వేతనాలకు దరఖాస్తుల ఆహ్వానం

నవతెలంగాణ -భువనగిరి రూరల్

2023-24 విద్యా సంవత్సరానికి గాను జిల్లాలోని వివిధ ప్రైవేట్, ప్రభుత్వ పాఠశాలలో వివిధ కోర్సులలో విద్యనభ్యసిస్తున్న ఎస్సీ విద్యార్థులు (నూతన, రెన్యువల్) పోస్ట్ మెట్రిక్ ఒకరవేత్తలకు ఆన్‌లైన్‌లో నేటి నుంచి డిసెంబర్ 31 వరకు దరఖాస్తు చేసుకోవాలని ఎస్సీ వెల్ఫేర్ ఆఫీసర్ జయపాల్ రెడ్డి శనివారం ఒక ప్రకటనలో కోరారు. విద్యార్థులు ఉపకార వేగతనాల నమోదు ప్రక్రియ సంబంధిత వెబ్‌సైట్‌లో దరఖాస్తు చేసుకోవాలని పేర్కొన్నారు.

ఐటీఐలో ప్రవేశానికి దరఖాస్తులు చేసుకోవాలి

నవతెలంగాణ- భువనగిరిరూరల్

జిల్లా లోని ప్రభుత్వ, ప్రయివేటు ఐటీఐల్లో మూడవ విడత ప్రవేశానికి గాను దరఖాస్తులు కోరుతున్నట్లు ఆలేరు ప్రభుత్వ ఐటీఐ ప్రిన్సిపాల్ బి.హరికృష్ణ శనివారం ఒక ప్రకటనలో కోరారు. ఈ అడ్మిషన్లు https://iti.telangana.gov.in వెబ్ సైట్ ద్వారా దరఖాస్తు చేసుకోవాలని తెలిపారు. పూర్తి వివరాలు కోసం 9866843920 మొబైల్ నెంబరును సంప్రదించాలని కోరారు.

ఘనంగా ఫొటోగ్రఫీ దినోత్సవం

నవతెలంగాణ-చౌటుప్పల్

చౌటుప్పల్ పట్టణకేంద్రంలో శనివారం ప్రపంచ ఫొటోగ్రఫీ దినోత్సవాన్ని నిర్వహించారు. ఫొటో కెమెరా సృష్టికర్త లూయిస్ డాగ్రే 184 ప్రపంచ ఫోటోగ్రఫీ దినోత్సవం సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళు లర్పించారు. అనంతరం స్థానిక ప్రభుత్వాసుపత్రిలోని రోగులకు పండ్లు, బ్రెడ్ పంపిణీచేశారు. ఈ కార్యక్రమంలో ఫోటో అండ్ వీడియో గ్రాఫర్స్ తంబరేని రవీందర్, తొర్పునూరి సాయిలుగౌడ్, మెట్టు రామచంద్రారెడ్డి, కందగట్ల కృష్ణ, సుక్క స్వామి, గంగాపురం కాటంరాజుగౌడ్, చింతల గణేశ్, బొడిగె ప్రభాకర్‌గౌడ్, వరగంటి వెంకట్‌గౌడ్, చంద్రశేఖర్, శంకర్, శివచారి, మహేశ్, రామకృష్ణ, మహేందర్, నాని పాల్గొన్నారు.

గుండాల : 184వ ప్రపంచ ఫొటోగ్రఫీ దినోత్సవం సందర్భంగా మండల కేంద్రంలో ఫొటోగ్రఫీ సృష్టికర్త లూయిస్‌డాగురె చిత్రపటానికి మండల ఫొటో అండ్ వీడియో గ్రాఫర్స్ ఆధ్వర్యంలో పూలమాలలు వేసి ఘనంగా నివాళు లర్పించారు.ఈ కార్యక్రమంలో ఆ సంఘం గౌరవ అధ్యక్షులు కొల్లవజ్జల శ్రీనివాస్ శర్మ,అధ్యక్షుడు కొడపర్తి భాస్కర్,ఉపాధ్యక్షులు సమ్మద్ పాషా,ప్రధాన కార్యదర్శి ఎలగందుల స్వామి సభ్యులు నారగాని యాదగిరి, బాలరాజు, మహేష్



తదితరులు పాల్గొన్నారు.

భూదాన్‌పోచంపల్లి : పురపాలక కేంద్రంలో శనివారం ప్రపంచ ఫొటోగ్రఫీ దినోత్సవాన్ని పురస్కరించుకొని మండల పొటో వీడియో గ్రాఫర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మండల అధ్యక్షుడు గుద్దేటి పాండు కెమెరా సృష్టికర్త లూయిస్ డాగురె చిత్రపటానికి పూలమాలలు వేసి ఘన నివాళులర్పించారు. అనంతరం నేతాజీ చౌరస్తా వద్ద ర్యాలీ నిర్వహించి ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో రోగులకు పండ్ల పంపిణీ చేశారు. తోటి ఫొటోగ్రాఫర్ గొట్టిముక్కుల రమేష్ అనారోగ్యంతో మృతిచెందగా వారి కుటుంబ సభ్యులకు ఫొటోగ్రాఫర్ రూ.10వేల ఫిక్స్ డిపాజిట్ బాండ్లను వారి పిల్లలకు అందించారు.ఈ కార్యక్రమంలో ప్రధాన కార్యదర్శి కేమ విష్ణుమూర్తి, సహాయ కార్యదర్శి రవ్వ నవీన్, గౌరవ సలహాదారులు



దోరణాల మధుసూదన్ , చింతల రామకృష్ణ, కార్యవర్గ సభ్యులు బాలలింగం,, చెక్క మల్లేష్, దొడ్డమోని వంశీధర్, దోర్నాల సదానందం, గోదాసు సతీష్, సభ్యులు సీత శ్రవణ్, వంగూరి నరేష్, వెంకటాచారి, రామేశ్వర్, జంగయ్య నగేష్, వెంకట్, తదితరులు పాల్గొన్నారు.

మోత్కూరు : వరల్డ్ ఫొటోగ్రఫీ దినోత్సవాన్ని శనివారం మోత్కూరు మున్సిపల్ కేంద్రంలో మండల ఫొటో, వీడియో గ్రాఫర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. కేక్ కట్ చేసి స్వీట్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ఫొటోగ్రాఫర్స్ అసోసియేషన్ మండల అధ్యక్షుడు చీమల వీరస్వామి, కోశాధికారి పి.ప్రవీణ్, గుండు శ్రీను,చేపూరి అనిల్, గొడిశాల రమేష్, జిక్కి, కోమటి జనార్దన్, సురేష్, ఎడ్ల శ్రీకాంత్, జలాల్, గనగాని రాజేష్, మహేష్, సాయి, వికాస్, కూరెళ్ల రాజశేఖర్, ప్రశాంత్, శేఖర్, ఉప్పల రాజశేఖర్, కూరెళ్ల రమేష్, భాస్కర్ తదితరులు పాల్గొన్నారు.

ఉపాధ్యాయుల అక్రమ డిప్యూటేషన్లను ఆపాలి

నవతెలంగాణ -భువనగిరి రూరల్



జిల్లాలో ప్రభుత్వ ఉపాధ్యాయులను అక్రమ డిప్యూటేషన్లను ఇచ్చి పోస్టింగ్ ఇస్తున్న పద్ధతిని ఆపాలని ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్ష కార్యదర్శులు బుర్ర అనిల్ వనం రాజు డిమాండ్‌చేశారు. శనివారం ఎస్ఎఫ్ఐ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో జిల్లా కలెక్టరేట్ కార్యాలయంలో జిల్లా కలెక్టర్ వినయ్ కృష్ణారెడ్డి కి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ జిల్లాలో ఉపాధ్యాయుల కొరతను తీర్చేందుకు పాఠశాలల్లో ఖాళీగా ఉన్న సబ్జెక్టు ఉపాధ్యాయులను 215 మందిని సర్దుబాటు చేశారన్నారు.. ఈ విషయాన్ని ముందు ఉంచుకొని జిల్లా విద్యాశాఖ అధికారులు 20 మంది ఉపాధ్యాయులకు వారు కోరిన చోట డిప్యూటేషన్ ఇస్తున్నారని, అక్రమ డిప్యూటేషన్లకు పాల్పడుతున్న జిల్లా అధికారుల పైన చర్యలు తీసుకొని అక్రమ డిప్యూటేషన్లను ఆపాలని ప్రభుత్వాన్ని కోరారు.ఈ కార్యక్రమంలో జిల్లా సహాయ కార్యదర్శులు చింతల శివ లావుడియా రాజు జిల్లా ఉపాధ్యక్షులు వేముల నాగరాజు జిల్లా కమిటీ సభ్యులు ఈర్ల రాహుల్ గంగదేవి సాయి పరమేశులు పాల్గొన్నారు.

21న కలెక్టరేట్ ఎదుట ధర్నాను జయప్రదం చేయాలి

నవతెలంగాణ-మోత్కూరు

ప్రజా సమస్యల పరిష్కారం కోసం ఈనెల 21న కలెక్టరేట్ ఎదుట జరిగే ధర్నాను విజయవంతం చేయాలని సీపీఐ(ఎం) మండల కార్యదర్శి గుండు వెంకటనర్సు కోరారు. మోత్కూరు మండలం దత్తప్పగూడెం గ్రామంలో శనివారం ఆ పార్టీ గ్రామశాఖ సమావేశం మామిడి కృష్ణ అధ్యక్షతననిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మండలంలో స్థాని సమస్యలు, విద్య, వైద్యం, రోడ్లు, సాగునీటి వనరులు లేక ప్రజలు ఇబ్బందులు పడుతున్నారని తెలిపారు. ఈ ప్రాంత అభివృద్ధి కోసం మోత్కూరును రెవెన్యూ డివిజన్ చేయాలని డిమాండ్ చేశారు. ఈసమావేశంలో నాయకులు దడిపెల్లి ప్రభాకర్, పానుగుల రమేష్, పిట్టల చంద్రయ్య, మామిడి కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

హస్త కళల ఉత్పత్తులను పరిశీలించిన విద్యార్థులు

నవతెలంగాణ-చౌటుప్పల్ రూరల్

మండలంలోని దండుమల్కాపురం గ్రామంలో ఇండస్ట్రియల్ టూర్ లో భాగంగా హైదరాబాద్ మెహిదీపట్నం కు చెందిన సెయింట్ ఆన్స్ కళాశాల విద్యార్థులు100 మంది విద్యార్థులు గ్రూపులుగా కలిసి టెక్స్టైల్ పార్క్ లో హస్తకళల మినీ క్రాఫ్ట్స్,గ్రీన్ ఇండస్ట్రియల్ పార్క్,కొయ్యలగూడెం గ్రామంలోని చేనేత కార్మికుల గృహాలను శనివారం సందర్శించారు. మినీ క్రాఫ్ట్ లో హస్త కళాకారులు స్క్రీన్ ప్రింటింగ్,బ్లాక్ ప్రింటింగ్, బాతింగ్ ప్రింటింగ్,టైఅండ్‌డై వస్త్రాలను తయారు చేసే పద్ధతిని పరిశీలించారు. ఈ కార్యక్రమంలోమినీ క్రాఫ్ట్ నిర్వాహకురాలు పుష్పలత ఫ్యాషన్ డిజైనర్ .కృష్ణమూర్తి ,సెయింట్ ఆన్స్ కళాశాల కామర్స్ హెచ్ఓడి అనురాధ ఫ్యాకల్టీలు రింకు,భవాని,ప్రణతి పాల్గొన్నారు.

ట్రాన్స్‌ఫార్మర్ ఏర్పాటు

నవతెలంగాణ-చిట్యాలటౌన్

మున్సిపాలిటీలోని 3వ వార్డు శ్రీరామ్ నగర్ కలినిలో ఇండ్ల పై ఉన్న 11 కెవి కరెంట్ తీగలను పక్కకు మార్చి, లోవోల్టేజీ సమస్యలను పరిష్కరించేందుకు 100 కేవీ కొత్త ట్రాన్స్‌ఫార్మర్‌ను శనివారం మున్సిపల్ చైర్మన్ కోమటిరెడ్డి చిన్న వెంకట్ రెడ్డి చొరవతో ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో మెండే సైదులు,పొన్నం లక్ష్మయ్య,గంట శ్రీనివాస్ రెడ్డి, వరకంతం నర్సిరెడ్డి,గాలి లింగయ్య,నూనె నగేష్, వల్లమల్ల యాదగిరి,చిత్రగంటి ప్రవీణ్, మెండే శ్రీను,జడల అనిల్,శ్రీకాంత్,కాలిని వసూలు పాల్గొన్నారు

ఘనంగా ప్రపంచ ఫొటోగ్రాఫర్స్ దినోత్సవం

నవతెలంగాణ-నార్కట్‌పల్లి

184వ ప్రపంచ ఫొటోగ్రాఫర్స్ దినోత్సవం ను శనివారం నార్కట్ పల్లి ఫోటో అండ్ వీడియో గ్రాఫర్స్ అసోసియేషన్ ఘనంగా నిర్వహించారు. , మొదటిసారిగా కెమెరా ని ఆవిష్కరించి ప్రపంచానికి కెమెరాను పరిచయం చేసిన లూయిస్ డాగురె చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు . అనంతరం మునుగోడు రోడ్డు నుండి అమ్మనబోలు రోడ్డు వరకు బైక్ ర్యాలీ నిర్వహించారు ఈ కార్యక్రమంలో నరసింహ, గౌరీ దేవి నరసింహ సతీష్, శివ, వెంకట్ రెడ్డి, గిరి, తిరుమల్ లింగస్వామి, శ్రీమన్, వెంకన్న తదితరులు పాల్గొన్నారు.

కోదాడ బరిలో...
గుజ్జ యుగంధర్‌రావు..?



- బీఆర్ఎస్ నుంచి పోటీకి కదుపుతున్న పావులు
- వివాదరహితుడు కావడంతో అధిష్టానం చూపు
- సిట్టింగ్ ఎమ్మెల్యేకు టికెట్ ఇస్తే పార్టీ వీడుతామంటున్న సీనియర్లు

నవతెలంగాణ-తుంగతుర్తి

బీఆర్ఎస్ పార్టీలో కోదాడ నియోజకవర్గంలో నెలకొన్న వర్గ పోరుకు త్వరలోనే అధిష్టానం చెక్ పెట్టనుందా!.... మాజీ ఎమ్మెల్యే వేనేపల్లి చందర్‌రావు, ఉద్యమ నేత కన్మంతరెడ్డి శశిధర్‌రెడ్డికి ప్రస్తుత ఎమ్మెల్యే బొల్లం మల్లయ్య యాదవ్‌కు మధ్య చాలాకాలంగా వర్గపోరు నడుస్తుంది. కోదాడ ఎమ్మెల్యే టికెట్ బీఆర్ఎస్ నుండి మల్లయ్య యాదవ్‌కి ఇస్తే తాము ఎట్టి పరిస్థితుల్లో మద్దతు తెలిపేదే లేదనీ, అలాంటి పరిస్థితి వస్తే తాము ప్రత్యామ్నాయం చూసుకోకతప్పదని తెగేసి చెబుతున్నారు. తమకు ఎమ్మెల్యే టికెట్ రాకున్నా ఫర్వాలేదు కానీ మల్లయ్య యాదవ్ కు మాత్రం టికెట్ ఇవ్వవద్దని అసమ్మతి నేతలు పట్టుబడుతున్నారు. ఈ పరిస్థితుల్లో పార్టీని గెలిపించుకోవాలంటే జెడ్పీ చైర్‌పర్సన్ గుజ్జ దీపిక భర్త యుగంధర్‌రావుకు టికెట్ ఇస్తే తాము కష్టపడి గెలిపించుకుంటామని అధిస్టానానికి సంకేతాలు పంపినట్టు తెలుస్తుంది. దీంతో అధిష్టానం ఆ వైపుగా దృష్టిసారించినట్టు విశ్వసనీయ సమాచారం.



ఎమ్మెల్యే మల్లయ్య యాదవ్‌పై అధికారపార్టీ నేతలే తీవ్ర విమర్శలు చేస్తుండడంతో చేసేది ఏమీ లేక వివాదరహితుడుగా, అర్థ, అంగబలం ఉన్న యుగంధర్‌రావుకు టికెట్ ఇస్తే గెలిచే అవకాశం ఉన్నట్లు కనిపిస్తుండడంతో అధిష్టానం ఆ దిశగా ఆలోచన మొదలుపెట్టినట్టు తెలుస్తుంది. మాజీ ఎమ్మెల్యే చందర్ రావు, మాజీ మార్కెట్ చైర్మన్ కన్మంతరెడ్డి శశిధర్ రెడ్డి తో పాటు ప్రస్తుతం మున్సిపల్ చైర్మన్, మోతె మండల జెడ్పిటిసి, ఎంపీపీ, పలువురు సర్పంచులు మిగతా మండలాల మండల స్థాయి నుండి గ్రామస్థాయి ప్రజాప్రతినిధులు కొందరు ప్రస్తుత ఎమ్మెల్యే మల్లయ్య యాదవ్ పై తీవ్ర వ్యతిరేకంగా ఉన్న విషయం తెలిసిందే. దీనికి తోడు గతంలో బీసీ కార్డుపై గెలిచిన మల్లయ్య గెలిచిన తర్వాత బీసీలకు తగిన న్యాయం చేయకపోవడం, తన గెలుపుకు తీవ్రంగా కృషి చేసిన మాజీ ఎమ్మెల్యే వేనేపల్లి చంద్రరావు, శశిధర్‌రెడ్డి లాంటి వారిని గెలిచిన తర్వాత పక్కకు నెట్టడంతో మల్లయ్య యాదవ్ పై తీవ్ర వ్యతిరేకత మొదలైంది. మొదట్లో తనకే టిక్కెట్ కావాలని వాదించిన చందర్‌రావు, కన్మంతరెడ్డి శశిధర్ రెడ్డి సైతం కాంగ్రెస్ పార్టీ నుండి బలమైన అభ్యర్థిని బరిలోకి దింపనుండడంతో వివాదరహితుడైన గుజ్జ యుగంధర్ రావును నిలబెట్టి గట్టెంక్కించేలా అధిష్టానం వద్ద వ్యూహాలు రచిస్తున్నట్టు తెలుస్తుంది. ఈ క్రమంలో త్వరలోనే స్థానిక నేతల సహకారంతో నియోజకవర్గ పర్యటన చేయడానికి యుగంధర్ రావు రంగం సిద్ధం చేసుకుంటున్నట్లు తెలుస్తోంది.

మాజీ ఎమ్మెల్యే చందర్ రావు సూచనల మేరకే....

కోదాడ నియోజకవర్గంలో నాలుగు సార్లు ఎమ్మెల్యే గెలిచిన వేనేపల్లి చందర్‌రావుకు నియోజకవర్గంలోని గ్రామాలతో పాటు కోదాడ పట్టణంలో గట్టిపట్టుంది. దీనికి తోడు అనుభవం కలిగిన నేత చంద్రరావు అండలేనిది కోదాడలో బీఆర్ఎస్ గెలవడం అసాధ్యం. చంద్రరావుతో పాటు కన్మంతరెడ్డి శశిధర్‌రెడ్డికి తన రెడ్డి సామాజిక వర్గంతో పాటు ఇతర సామాజిక వర్గాల నాయకులలో మంచి పట్టుంది. గతంలో ఎవరి దారి వాళు చూసుకున్న ఈ ఇద్దరు నేతలు ప్రస్తుతం ఐక్యతారాగం అందుకోవడం విశేషం. వీరిద్దరికి తోడు మున్సిపల్ చైర్మన్ శిరీష లక్ష్మీనారాయణ, మోతే, చిలుకూరుతో పాటు నియోజకవర్గంలో ఎమ్మెల్యే తీరుపై వ్యతిరేకంగా ఉన్న నేతలంతా వీరి వర్గంలోనే ఉండడం విశేషం. సిట్టింగ్ ఎమ్మెల్యే స్థానాన్ని బీఆర్ఎస్ కోల్పోవద్దంటే సీనియర్లు, అసమ్మతి వర్గం వారు సూచిస్తున్న అభ్యర్థిని బరిలో నిలపడం తప్పనిసరి అని అధిష్టానం భావిస్తున్నట్టు తెలుస్తోంది. ఈ క్రమంలోనే అధిష్టానానికి చంద్రరావు యుగంధర్‌రావు పేరును సూచించినట్టు తెలుస్తోంది.

అధికార పార్టీ ప్రజాప్రతినిధులే అడ్డం తిరగడంతో..

ఎమ్మెల్యేగా మల్లయ్య యాదవ్ గెలిచిన తర్వాత స్వయంగా అతనే అభ్యర్థులను ఎంపిక చేసుకొని సర్పంచులను, ఎంపీపీ, జెడ్పిటిసిలను కష్టపడి గెలిపించుకున్నారు. మున్సిపల్ చైర్మన్‌తో సహా ఆయన స్వయంగా ఎంపిక చేసిన వారే. ఈయన గెలిపించిన నేతలు ఈయనకు అడ్డం తిరుగుతుండడంతో అధిష్టానం ఎమ్మెల్యే అభ్యర్థిని మార్చాలని ఆలోచన మొదలుపెట్టిందని సమాచారం. ఇటీవల జరిగిన మంత్రి జగదీశ్ రెడ్డి జన్మదిన వేడుకల్లో అసమ్మతి నేతలు మాట్లాడుతూ ఎమ్మెల్యే బొల్లం మల్లయ్య యాదవ్‌కు టికెట్ ఇస్తే తాము సహకరించబోమని కరాకండిగా చెప్పడం నియోజకవర్గంలో హాట్ టాపిక్‌గా మారాయి. యుగంధర్ రావును బరిలో నిలిపితే గెలిచే అవకాశాలున్నట్టు ఇంటెలిజెన్స్ వర్గాలు సైతం అధిష్టానానికి సూచించడంతో అభ్యర్థిత్వం ఖరారు చేసే యోచనలో ఉన్నట్లు సమాచారం.

అక్రమ డిప్యూటేషన్లను రద్దు చేసేంతవరకు పోరాటం

నవతెలంగాణ-దామరచర్ల



అక్రమ డిప్యూటేషన్లను రద్దు చేసేంతవరకు ఎస్ఎఫ్ఐ పోరాటం చేస్తుందని ఆ సంఘం జిల్లా కార్యదర్శి ఖమ్మంపాటి శంకర్ అన్నారు.మండలంలోని ప్రభుత్వ పాఠశాలలో ఆ సంఘం ఆధ్వర్యంలో సర్వే నిర్వహించారు. అనంతరం ఆయన మాట్లాడారు.దామరచర్ల మండలపరిధిలోని కొత్తపేటతండాలో ఏడుగురు విద్యార్థులకు ఇద్దరు టీచర్లను నియమించారని చెప్పారు. పెద్దతండాలో పిల్లలు ఎవరు లేకున్నా ఇక్కడ మూడు నెలలుగా ఖాళీగా వచ్చి కూర్చొని పోయి ప్రభుత్వం వేతనం తీసుకోవడం జరిగిందని తెలిపారు.ఇక్కడ పిల్లలు లేరని ఎంఈఓకు తెలియదా అని ప్రశ్నించారు.బాలాజీనగర్‌లో విద్యార్థుల సంఖ్య 12మంది, ఇక్కడ రెగ్యులర్ టీచర్ వున్నప్పటికీ మరో టీచర్‌ను ఇక్కడే ఉంచారన్నారు.కేశవాపురంలో గత జూన్ నుంచి విద్యార్థుల సంఖ్య సున్నా ఒక టీచర్‌ను ఉంచినట్లు చెప్పారు.ఖాళీగా వుంచి మూడు నెలలూగా ఇక్కడి టీచర్, కాంప్లెక్స్ హెడ్ మాస్టర్, ఎంఈఓ కలిసి ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థులు లేక పోయినా గోడలకు పాఠాలు చెప్పి ప్రభుత్వ వేతనం తీసుకోవడం ఎంతవరకు సమంజసమని ప్రశ్నించారు. వెంటనే కాంప్లెక్స్ హెడ్‌మాస్టర్‌ను సస్పెండ్ చేయాలని కోరారు. 96 మంది విద్యార్థులు గల ఐలాపురం పాఠశాలలో పని చేస్తున్న టీచర్ ను మిర్యాలగూడ నియోజకవర్గం పరిధి దాటి డీఈఓ చెప్పాడని నాగార్జునసాగర్ నియోజకవర్గంలోని తిరుమలగిరిసాగర్‌కి మౌఖిక ఆదేశానుసారం ఏవిధంగా పంపుతారన్నారు. ఇదేనా పారదర్శకత అని ప్రశ్నించారు.ఐలాపురం ప్రభుత్వ పాఠశాలలో సుమారు 15రోజుల నుంచి ఇంగ్లీష్ టీచర్ లేక పోవడంతో తల్లిదండ్రులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారని చెప్పారు.వెంటనే జిల్లావ్యాప్తంగా డీఈఓ,ఎంఈఓలు కలిసి ప్రభుత్వ నిబంధనలు , కలెక్టర్ ఆదేశాలు లేకుండా ఇష్టానుసారంగా వ్యవహరిస్తూ నల్లగొండ జిల్లా విద్యావ్యవస్థను నాశనం చేస్తున్నారని విమర్శించారు.ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ జిల్లా కమిటీ సభ్యులు మూడావత్ జగన్‌నాయక్ దామరచర్ల కార్యదర్శి ధీరావత్ వీరన్ననాయక్ తదితరులు పాల్గొన్నారు.

దేవరకొండ ఎమ్మెల్యే రవీంద్రకుమార్‌కు టికెట్ ఇవ్వొద్దు

- మంత్రి హరీశ్‌రావును, ఎమ్మెల్సీ పల్లా రాజేశ్వర్‌రెడ్డిని కలిసిన బీఆర్ఎస్ నాయకులు

నవతెలంగాణ-దేవరకొండ



ఎన్నికలు దగ్గర పడుతున్న కొద్దీ దేవరకొండ నియోజకవర్గంలో అధికార పార్టీ నాయకుల్లో ఎమ్మెల్యేపై అసమ్మతి రోజురోజుకు పెరుగుతూ పోతుంది .దేవరకొండ ఎమ్మెల్యేగా ఉన్న రమావత్ రవీంద్రకుమార్‌కు వచ్చే ఎన్నికలలో టికెట్ ఇవ్వొద్దని శాసన మండలి చైర్మెన్ గుత్తా సుఖేందర్‌రెడ్డి అనుచరులు, కొంతమంది నియోజకవర్గంలోని బీఆర్ఎస్ నాయకులు శనివారం ఆర్థిక శాఖ మంత్రి హరీష్‌రావును ,ఎమ్మెల్సీ పల్లా రాజేశ్వర్‌రెడ్డిని కలిసి ఫిర్యాదు చేసినట్టు తెలిసింది. రవీంద్రకుమార్‌కు మళ్లీ టికెట్ ఇస్తే దేవరకొండ నియోజకవర్గంలో బీఆర్ఎస్‌కు ఓటమి తప్పదని వారికి వివరించారు. పార్టీకి నష్టం కలిగించే పనులు ఏమాత్రం చేయకూడదని ఏదైనా సమస్య ఉంటే కూర్చొని మాట్లాడుకుందామని మంత్రి నచ్చజెప్పినట్టు సమాచారం. అనంతరం ఎమ్మెల్సీ పల్లా రాజేశ్వర్‌రెడ్డిని కలిసి దేవరకొండ విషయంపై క్లుప్తంగా ఆయనతో ఎమ్మెల్యే మీద ఉన్న అసమ్మతి వివరించినట్లు పేర్కొన్నారు. వచ్చే ఎన్నికలలో రవీంద్రకుమార్‌పై వ్యతిరేకత తీవ్రంగా ఉందని ఇది కాంగ్రెస్ అభ్యర్థికి బలం పెరుగుతుందని వివరించినట్టు తెలిసింది. రవీంద్రకుమార్ టికెట్ ఇస్తే ఆయనకు వ్యతిరేకంగా పనిచేస్తామని చెప్పినట్టు కూడా సమాచారం. ఈ విషయంపై సీఎంతో మాట్లాడి మళ్లీ సర్వే చేపిస్తామని హామీ ఇచ్చినట్లు అసమతి నాయకులు తెలిపారు. ఎమ్మెల్యేకు వ్యతిరేకంగా మంత్రిని,ఎమ్మెల్సీని కలిసిన వారిలో దేవరకొండ మున్సిపల్ చైర్మెన్ ఆలంపల్లి నర్సింహ,ఎంపీపీ నల్లగాసు జాను యాదవ్, మాజీ ఎంపీపీ నేనెవత్ వస్యానాయక్, రైతుబంధుసమితి మండలఅధ్యక్షులు సిరందాసు కృష్ణయ్య, నాయకులు దొంతినేని యాదగిరిరావు, సర్పంచులు ఏమిరెడ్డి వెంకట్‌రెడ్డి,నోముల లక్ష్మీయాదయ్య,మల్లేష్,కాబట్టి అంజి ,ఎంపీటీసీ యాసాని రజిత హనుమంతురెడ్డి, బిక్కునాయక్, నేనావత్ భరత్‌నాయక్, నాగవరం వెంకటేశ్వరరావు, ఎస్.వీరారెడ్డి, ఆంజనేయులు, రమేశ్, పర్వతాలు, లచ్చయ్య ఉన్నారు.

రాష్ట్ర పద్మశాలి యువజన విభాగం ప్రచార కార్యదర్శిగా సామల భాస్కర్

నవతెలంగాణ-రాజపేట

రాజపేట మండలం లోని రఘునాథపురం, గ్రామానికి చెందిన యువజన విభాగం అధ్యక్షుడు అంబటి శ్రీనివాస్, యాదాద్రి భువనగిరి జిల్లా రాజపేట మండలం రఘునాథపురం గ్రామానికి చెందిన సామల భాస్కర్ ను, రాష్ట్ర పద్మశాలి యువజన విభాగం ప్రచార కార్యదర్శిగా నియామకం చేసినట్లు యువజన విభాగం అధ్యక్షుడు అంబటి శ్రీనివాస్ తెలిపారు జాతీయ అధ్యక్షుడు కందగట్ల స్వామి, లు నియామక పత్రాన్ని శనివారం అందజేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ గాడిపెళ్లి శ్రవణ్ కుమార్, శ్రీరామ్ సత్తయ్య తదితరులు పాల్గొన్నారు.

రాష్ట్ర కార్యనిర్వాక అధ్యక్షులుగా మాచర్ల సంతోష్‌కుమార్

నవతెలంగాణ-చౌటుప్పల్ రూరల్

చౌటుప్పల్ మండలం కొయ్యలగూడెం గ్రామానికి చెందిన మాచర్ల సంతోష్ కుమార్ ను అఖిలభారత పద్మశాలి సంఘం రాష్ట్ర కార్యనిర్వాక అధ్యక్షులుగా నియమకమయ్యారు. హైదరాబాదులో సంఘ భవనంలో శనివారం జాతీయ అధ్యక్షులు కందగట్ల స్వామి,రాష్ట్ర అధ్యక్షులు మచ్చ ప్రభాకర్ రావు, అఖిలభారత రాజకీయ విభాగం అధ్యక్షులు బొల్ల శివశంకర్, చేతుల మీదగా నియామక పత్రాన్ని అందుకున్నారు.మాచర్ల సంతోష్ కుమార్ మాట్లాడుతూ తెలంగాణ ప్రాంత పద్మశాలిల అభివృద్ధి కోసం తోడ్పాటు అందిస్తానని తెలిపారు.పద్మశాలిల యువకుల కొరకు నా వంతు సహాయ సహకారాలు అందిస్తానని తెలిపారు.ఈ కార్యక్రమంలో జిల్లా వెంకటేష్,మాచర్ల కృష్ణ,రవ్వ సంతోష్,కైరంకొండ అమర్నాథ్,వర్కాల శ్రవణ్ తదితరులు పాల్గొన్నారు.

టీడీపీ రాష్ట్ర అధ్యక్షులు కాసాని జన్మదిన వేడుకలు

నవతెలంగాణ-భువనగిరిరూరల్

తెలంగాణ తెలుగుదేశం పార్టీ రథసారధి కాసాని జ్ఞానేశ్వర్ ముదిరాజు జన్మదినం సందర్భంగా రాయగిరి లోని సహోదయ అనాథాశ్రమంలో కేక్ కట్ చేసి వృద్ధులకు పండ్లు బ్రెడ్ ప్యాకెట్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో తెలుగు రైతు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎలిమినేటి సుధాకర్ రెడ్డి, భువనగిరి మండల పార్టీ అధ్యక్షులు ఎర్రబోయిన రమేష్ యాదవ్, ఉపాధ్యక్షులు పెద్దింటి కొండల్ రెడ్డి , ప్రధాన కార్యదర్శి కనకరాజు, ముదిరాజు లు పాల్గొన్నారు .

పేద వ్యాపారులకు గొడుగులు పంపిణీ

నవతెలంగాణ-రామన్నపేట

మండల కేంద్రంలోని పేద రోడ్డు సైడ్ వ్యాపారులకు బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు శేపూరి రవీందర్ శనివారం గొడుగుల పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో యాద్రాది భువనగిరి జిల్లా కిసాన్ మొర్చ ఉపాధ్యక్షులు శానకొండ బిక్షమాచారి, మండల సహాయక ఇంచార్జ్ చిలకమెట్ల అశోక్, దళిత మోర్చా రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు మాస శ్రీనివాస్, బిజెపియం రామన్నపేట మండల అధ్యక్షులు అక్కినపల్లి సైదులు, నాయకులు పల్లె వెంకన్న, గుండాల నరేష్ గౌడ్, తదితరులు పాల్గొన్నారు.

మూగజీవాలకు ఉచిత గాలికుంటు టీకాలు

నవతెలంగాణ-రామన్నపేట

మండలంలోని సిరిపురం గ్రామ పాల కేంద్రంలో పాల సంఘం చైర్మన్ ఏళ్ల రాణి సంతోష్ రెడ్డి ఆధ్వర్యంలో శనివారం పశువులకు ఉచింతంగా గాలి కుంటు టీకాలు వేశారు. పాడి రైతులు, జీవాల పెంపకం దారులు ఈ కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకోవాలని పాల సంఘం చైర్మే సంతోష్ రెడ్డి, గ్రామ సర్పంచ్ అప్పం లక్ష్మీనర్సు, ఎంపీటీసీ బడుగు రమేష్ సూచించారు. ఈ కార్యక్రమంలో మండల పశు వైద్యాధికారి శ్రీధర్ రెడ్డి, సిబ్బంది పాల్గొన్నారు.

డబుల్ బెడ్రూం ఇండ్ల పంపకం లేదా?

నవతెలంగాణ-యాదగిరిగుట్ట రూరల్

కోటి ఆశలతో కొట్లాడి సాధించుకున్న తెలంగాణ రాష్ట్రంలో ప్రభుత్వానికి మద్యం టెండర్లపై ఉన్న ఆత్రుత అర్హులైన పేదలకు ఇండ్లు ఇచ్చే ఆలోచనలో లేదని సీపీఐ (ఎం-ఎల్) న్యూడెమోక్రసీ భువనగిరి డివిజన్ కార్యదర్శి బేజాడి కుమార్ అన్నారు.యాదగిరిగుట్ట మండలం సాదివెల్లి గ్రామంలో శనివారం జిల్లా సదస్సు పోస్టల్ ఆవిష్కరణ చేశారు. ఈ సందర్భంగా బేజాడి కుమార్ పాల్గొని మాట్లాడుతూ కేసీఆర్ ప్రభుత్వం ఎన్నికల సమయంలో ఉచిత పథకాల పేరుతో ప్రజలను ప్రలోభాలకు గురిచేస్తుందన్నారు. సెప్టెంబర్ 15న భువనగిరి పట్టణంలో నిర్వహించే జిల్లా సదస్సును ప్రజలు, ప్రజాస్వామిక వాదులు జయప్రదం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో సీపీఐ (ఎం-ఎల్) న్యూడెమోక్రసీ నాయకులు ఇంజ శ్రీనివాస్, కొంగరి సాయిరాం, సుంకే సుగుణ, దగ్గు నరసయ్య, దయ్యాల రాములు, ఎస్ వెంకటయ్య , మల్లయ్య, రాజయ్య , బిక్షపతి ,లక్ష్మి, మణెమ్మ, రాములు ,వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

ఎమ్మెలే ప్రతిభ కీచైన్లు పంపిణీ

నవతెలంగాణ-ఆలేరుటౌన్

ఆలేరులోని ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయం వద్ద బీఆర్ఎస్ సభ్యులు సందిల భాస్కర్ గౌడ్ ప్రత్యేకంగా తయారు చేపించిన ఎమ్మెల్యే ప్రతిమగల కీ చైన్లను ప్రభుత్వ విప్, ఆలేరు శాసన సభ్యురాలు శ్రీమతి గొంగిడి సునీత మహేందర్ రెడ్డి చేతుల మీదుగా ఆవిష్కరించారు. అనంతరం కిచెన్లను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ మోత్కుపల్లి జ్యోతి ప్రవీణ్ బి ఆర్ఎస్ సభ్యులు పాల్గొన్నారు.

ఘనంగా ప్రపంచ ఫొటోగ్రఫీ దినోత్సవ వేడుకలు

- కేక్ కట్ చేసి శుభాకాంక్షలు తెలిపిన ఎమ్మెల్యే

నవతెలంగాణ-నల్గొండ కలెక్టరేట్

ప్రపంచ ఫొటోగ్రఫీ 184 వ దినోత్సవ వేడుకలను పురస్కరించుకొని తెలంగాణ ఫోటో జర్నలిస్ట్ అసోసియేషన్ (టిఫిజేఏ) నల్లగొండ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం నందు వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో నల్లగొండ శాసనసభ్యులు కంచర్ల భూపాల్ రెడ్డి, మున్సిపల్ చైర్మన్ మందడి సైదిరెడ్డి ముఖ్య అతిథులుగా పాల్గొని కేక్ కట్ చేసి ఫోటో జర్నలిస్టులకు శుభాకాంక్షలు తెలిపారు. రాష్ట్రస్థాయిలో ఉత్తమ అవార్డు అందుకున్న ఫోటో జర్నలిస్టులు ముచ్చర్ల విజయ్ కుమార్, ముచ్చర్ల శ్రీనివాస్, ఆకాష్ లను అభినందించారు. ఈ కార్యక్రమంలో వివిధ ఫోటోగ్రాఫర్లు పాల్గొన్నారు.



సంక్షేమ పథకాలు అర్హులకు అందేలా చూడాలి


నవతెలంగాణ-కేతెపల్లి

గ్రామాలలో ప్రభుత్వ సంక్షేమ పథకాలు అర్హులైన పేదలకు అందేలా చూడాలని జిల్లా అడిషనల్ కలెక్టర్ హేమంత్ కేశవ్ పాటిల్ అన్నారు. కేతపల్లి మండలంలోని చీకటి గూడెం, కొర్లపాడు గ్రామపంచాయతీ కార్యాలయాలను శనివారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా కేశవ్ పాటిల్ మాట్లాడుతూ గ్రామాల్లోని మౌలిక సదుపాయాల సమస్య పరిష్కారానికి చర్యలు తీసుకుంటున్నామని చెప్పారు. అధికారులు ప్రజలకు అందుబాటులో ఉండి సమస్యల పరిష్కారానికి కృషి చేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా పంచాయతీ అధికారి విష్ణువర్ధన్ రెడ్డి ఎంపీడీవో లక్ష్మారెడ్డి గ్రామపంచాయతీ సిబ్బంది పాల్గొన్నారు.

గౌడకుల బాంధవుడు సీఎం కేసీఆర్

- బీఆర్ఎస్ జిల్లా నాయకులు చెరుకు లింగంగౌడ్

నవతెలంగాణ-మర్రిగూడ



గౌడ కుల బాంధవుడు సీఎం కేసీఆర్ అని బీఆర్ఎస్ జిల్లా నాయకులు చెరుకులింగంగౌడ్ శనివారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు.హైదరాబాద్ నగరం నడి ఒడ్డున ట్యాంక్‌బండ్‌పై సర్దార్ సర్వాయి పాపన్నగౌడ్ భారీవిగ్రహం ఏర్పాటుకు శుక్రవారం తెలంగాణ ప్రభుత్వం మూడు కోట్ల రూపాయల నిధులు మంజూరు చేసిన సందర్భంగా ముఖ్యమంత్రి కేసీఆర్ కు ఆయన కృతజ్ఞతలు తెలియజేశారు.అదేవిధంగా రాష్ట్ర ప్రభుత్వం ఎక్సైజ్ పాలసీ ద్వారా గౌడ కులస్తులకు వైన్‌షాపులకి రిజర్వేషన్ కల్పించి తాటి, ఈత చెట్లకు పద్దు రద్దు చేయించి,గీతా కార్మికులు తాటి చెట్టు ప్రమాదాల బారిన పడకుండా సేఫ్టీ మోకులను అందించాలని నిర్ణయం తీసుకున్న సందర్భంగా కేసీఆర్‌కు ధన్యవాదాలు తెలిపారు.

ఏఎన్ఎం బాధలు తీర్చండి

నవతెలంగాణ-నల్గొండ కలెక్టరేట్

గత నాలుగు రోజులుగా 2వ ఏఎన్ఎం లు సమ్మె చేస్తున్న ప్రభుత్వం వారి పట్ల కనికరం చూపక పోవటం అన్యాయమని ఏఐటీయూసీ జిల్లా ప్రధాన కార్యదర్శి పల్లా దేవేందర్ రెడ్డి ఆరోపించారు నల్లగొండ జిల్లా కలెక్టర్ కార్యాలయం వద్ద జరుగుతున్న రెండోవ ఏఎన్ఎంల నిరవధిక సమ్మె శనివారం నాల్గవ రోజు కొనసాగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఒక్కొక్క ఏఎన్ఎం 36 రిజిస్టరు ఆన్లైన్, అఫ్ లైన్ లో నిర్వహిస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. యూనిఫాం అలవెన్స్ కూడా ఇవ్వటం లేదు.సొంత ఫోన్ లతో, ప్రభుత్వం టాబ్ లు ఇచ్చిన నెట్ బాలెన్స ఇవ్వటం లేదు అన్నారు. ఆరు నుండి పది వేల మంది జనాభాకు ఒక్క ఏఎన్ఎం పని చేస్తుందన్నారు. వెంటనే వారి సమస్యలను పరిష్కరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో రెండవ ఏఎన్ఎం యూనియన్ జిల్లా అధ్యక్షురాలు రత్నకుమారి, జిల్లా కార్యదర్శి నర్సమ్మ పద్మ, నాగమణి,వసంత,సుశీల, గీతరాని, భూదేవి,లత, సైదమ్మ, రేణుక,సరిత,గాయత్రి, సత్యమ్మా, విజయసుధ,నిర్మల,లత, కౌసల్య,పార్వతి, సులోచన, సాలమ్మ,గీత,నీలవేణి, లక్ష్మమ్మ,జ్యోతి,శారద, పుష్ప,విజయలక్ష్మి, చెంద్రకల,రజిత,రెహానా, అనిత, సుప్రియ,నాగలక్ష్మి మాధురి, తదితరులు పాల్గొన్నారు.



మిషన్ భగీరథ నీరు కలుషితం

- పోలేపల్లిలో రెండు చోట్ల పగిలిన పైపు
- పైపులోకి వెనక్కు వెళ్తున్న మురుగు, బురద నీళ్లు
- రోగాల బారిన ప్రజలు
- చేతిపంపులు మరమ్మతులు చేయక మూడేండ్లు

నవతెలంగాణ-పెద్దవూర



ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా చేపట్టిన మిషన్ భగీరథ తాగునీటి సరఫరా మండలంలోని పోతునూరు పంచాయతీ పరిధిలోని పోలేపల్లి గ్రామంలో పూర్తిగా కలుషితంగా మారింది. ప్రజల తాగునీటి అవసరాలను తీర్చేందుకు ప్రభుత్వం మిషన్ భగీరథ పథకం కింద ఇంటింటికీ తాగునీటిని అందిస్తున్నారు. వర్షాకాలం వచ్చిందంటే చాలు నీరు మురికిగా మరుతూ తాగడానికి ఏమాత్రం పనికి రాకుండాపోతున్నాయి.సీసీ రోడ్ల వెంట పైపు లైన్లు పగిలి నీరంతా బురదమయంగా మారుతుంది.వర్షాకాలం కావడంతో మురుగునీళ్లు, బురద నీళ్లు పగిలిన పైపుల వెంట వెనక్కు వెళ్తున్నాయి.దీంతో తాగునీళ్లు కలుషితం అవుతున్నాయని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.అంతేగాక మూడేండ్లుగా గ్రామంలో ఉన్న రెండు చేతిపంపులకు మరమ్మతులు చేయలేదు. దీంతో మిషన్ భగీరథ నీళ్లు రానప్పుడు నీళ్ల కోసం పంట పొలాలకు వెళ్ళాల్సి వస్తుందని గ్రామస్తులు వాపోతున్నారు. పోలేపల్లి గ్రామం పోతునూరు పంచాయతీలోని 5,6వార్డులు 68 కుటుంబాలు 215 మంది ఓటర్లు వున్నారు.కలుషితం నీళ్లు తాగడంతో పలురకాల వ్యాధులు సోకుతున్నాయని చెపుతున్నారు.ఏడాదికాలంగా ట్యాంక్ శుభ్రం చేయక గత రెండు రోజుల క్రితం శుభ్రం చేశారని గ్రామస్తులు చెపుతున్నారు. భగీరద నీళ్లు రానప్పుడు, చేతి పంపులు పనిచేయక, పంచాయతీ బోరు నడవక ఇబ్బందులు పడుతున్నారు. సర్పంచ్ మరమ్మతులు చేపట్టి పరిశుభ్రమైన నీటిని అందించాలని, అలాగే చేతి పంపులు పనిచేసేలా చూడాలని గ్రామ పంచాయతీ మోటార్‌కు త్రీపేస్ కరెంటు సప్లై ఇవ్వాలని గ్రామ ప్రజలు కోరుతున్నారు.

తాగునీటికి ఇబ్బందిపడుతున్నాం

కోరుమేటి పాపయ్య

నేను వికలాంగుడిని నీళ్లు తెచ్చుకోవాలంటే ఇబ్బందిగా వుంది. అయినా భగీరద నీళ్లు రానప్పుడు చేతిపంపుల వద్దకు వెళదామంటే ఉన్న రెండు చేతి పంపులు మరమ్మతులు చేయలేదు.మూడేండ్లుగా ఎవరూ పట్టించు కోవడం లేదు. దాంతో పైపులు పగిలి కలుషిత మవుతున్న నీటినే తాగుతున్నాం.

బాధిత కుటుంబానికి కొండేటి భరోసా

నవతెలంగాణ- నకిరేకల్

మండలంలోని చందుపట్ల గ్రామపంచాయతీ పరిధిలోని కందిమల్లవారిగూడెంలో కాంగ్రెస్ పార్టీ కార్యకర్త సూరారపు వెంకన్న మృతి చెందారు. శనివారం బాధిత కుటుంబాన్ని టీపీసీసీ ప్రధాన కార్యదర్శి కొండేటి మల్లయ్య పరామర్శించి ఆర్థిక సహాయం అందజేశారు. వెంకన్న కుమార్తె చదువుకు అయ్యే ఖర్చును తాను భరిస్తానని హామీ ఇచ్చారు. అదేవిధంగా నకిరేకల్ మున్సిపాలిటీ పరిధిలోని మూసి రోడ్ లో నివాసముంటున్న కాంగ్రెస్ కార్యకర్త పన్నాల మల్లారెడ్డి రోడ్డు ప్రమాదంలో గాయపడగా పరామర్శించి ఆర్థిక సహాయం అందజేశారు. ఆయన వెంట పార్టీ సీనియర్ నాయకులు పన్నాల రాఘవరెడ్డి, యాస కర్ణాకర్ రెడ్డి, బొప్పని యాదగిరి, తొడుసు సైదులు, ఆదిమల్ల మధు, ఆవుల వేణు ఉన్నారు.

ఓటరు అవగాహనా ర్యాలీ

నవతెలంగాణ-మిర్యాలగూడ

నల్లగొండ జిల్లా వ్యాప్తంగా ఓటర్ అవగాహన, చైతన్యం కోసం మిర్యాలగూడ ఎన్నెస్పీ క్యాంప్ గ్రౌండ్ నుండి ప్రభుత్వ జూనియర్ కళాశాల వరకు 5 కె రన్ నిర్వహించారు.ఈ కార్యక్రమాన్ని డీఎస్పీ వెంకటగిరి జెండా ఊపి ప్రారంభించారు.అనంతరం సీనియర్ ఓటర్లను సన్మానించారు.5కే రన్ లో ముందున్న వారికి బహుమతులు ప్రదానం చేశారు.5కె రన్‌లో మొదటి బహుమతి పొందిన గుడిపాటి కోటయ్యకు, సీనియర్ సిటిజన్స్‌కు శాలువా, మెమొంటోలతో సన్మానం చేశారు.ఈ కార్యక్రమంలో మిర్యాలగూడ నియోజకవర్గ ఎస్‌వీఈఈపీ నోడల్ అధికారి ప్రతాప్‌నాయక్,సీఐ సత్యనారాయణ, ఎస్సై నర్సింహులు, శ్రీనునాయక్, డిప్యూటీ తహసీల్దార్ అనిల్‌కుమార్, ఎంపీడీవో జ్యోతిలక్ష్మి, జితేందర్‌రెడ్డి, జానయ్య, సంగీత, మండల విద్యాధికారి బాలాజీనాయక్ పాల్గొన్నారు.

దేవరకొండ :ఓటుహక్కుపై అవగాహన కల్పిస్తూ దేవరకొండ రెవెన్యూ డివిజన్,దేవరకొండ స్పోర్ట్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో 5 కె రన్ నిర్వహించారు. స్థానిక డిండి చౌరస్తా నుండి బస్టాండు వరకు ర్యాలీగా వెళ్లి ఓటు హక్కు ఎలా వినియోగించుకోవాలని అవగాహన కల్పించారు.ఈ సందర్భంగా ఆర్డీవో శ్రీరాములు మాట్లాడుతూ ప్రతిఒక్కరూ ఓటు హక్కును వినియోగించుకోవాలని, 18 ఏండ్లు నిండిన వారు ఓటు నమోదు చేసుకోవాలని సూచించారు.ఈ కార్యక్రమంలో తహసీల్దార్ సంతోష్‌కిరణ్, సీఐ నాగభూషణంరావు, ఎస్సై రాజు, కమిషనర్ వెంకటయ్య,ఎస్‌టీఓ ప్రసన్నకుమార్, డేనియల్, నాగేశ్వరరావు,కరాటే మాస్టర్ శ్రీను, డ్యాన్స్ మాస్టర్ జగన్, అయూబ్ ,మోబిన్, నిఖిల్, నరేష్, జాఫర్ అలీ, నాగరాజు, రవికుమార్, ఆంజనేయులు, రాములు, శ్రవణ్, స్వామి, బాలు,వెంకట్, బాబా పాల్గొన్నారు.